విశాలాంధ్ర
వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా
గురువారం 14, నవంబరు - 2024 | 8 పేజీలు

వేగం, నాణ్యత, నిష్పక్షపాతంగా పిజిఆర్ఎస్ దరఖాస్తులను పరిష్కరించాలి

రెవెన్యూ సర్వీసులలో బియాండ్ ఎస్ఎల్ఏ దాటరాదు
విద్యార్థుల అపార్ ఐడి కోసం నోటరీ కోరవద్దు
హౌస్ హోల్డ్ జియో ట్యాగింగ్ వేగవంతంగా పూర్తి చేయాలి
ఇండ్ల నిర్మాణంలో దశల వారీ ప్రగతి సాధించాలి
ఎన్సిపిఐలో బ్యాంక్ అకౌంట్లకు ఆధార్ లింక్ తప్పనిసరిగా చేయాలి
లక్ష్యాల సాధనలో నిర్లక్ష్యం చూపరాదు
జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి

విశాలాంధ్ర -రాజంపేట: వేగం, నాణ్యత, నిష్పక్షపాతం మరియు చట్ట ప్రకారం పిజిఆర్ఎస్ దరఖాస్తులను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి మండల స్థాయి అధికారులను ఆదేశించారు. బుధవారం రాజంపేట ఎంపీడీవో కార్యాలయాలలో సీఎంఓ పిజిఆర్ఎస్ దరఖాస్తులు, విద్యార్థులకు అపార్ ఐడి జనరేషన్, హౌస్ హోల్డ్ జియో ట్యాగింగ్, ఇండ్ల నిర్మాణ ప్రగతి, ఎన్సిపిఐలో బ్యాంక్ అకౌంట్లకు ఆధార్ లింక్ అంశాలలో తాసిల్దార్లు, ఎంపీడీవోలు, డిటీలు, వీఆర్వోలు, గ్రామ, పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, ఏపీఎంలు, మండల స్థాయి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఆయా అంశాలలో తీసుకోవాల్సిన చర్యలపై కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం, ముఖ్యమంత్రి సూచించిన విధంగా ప్రజల సమస్యలను అత్యంత ప్రాధాన్యతతో వేగవంతంగా, నాణ్యతగా చట్ట ప్రకారం నిష్పక్షపాతంగా పరిష్కరించాలన్నారు. ఇందులో భాగంగా రెవెన్యూ శాఖకు సంబంధించి ముఖ్యమంత్రి కార్యాలయం, పిజిఆర్ఎస్ ద్వారా అందిన ఫిర్యాదులపై అదే రోజు లేదా మరుసటి రోజు క్షేత్రస్థాయిలో అర్జీదారులను కలిసి ఖచ్చితమైన విచారణ చెయ్యాలని సూచించారు. పిటిషనర్‌తో విఆర్ఓ, ఆర్ఐ, తాసిల్దారు తప్పనిసరిగా మాట్లాడాలి. ఏదైనా అంశంలో నోటీస్ ఇవ్వాల్సి ఉంటే చట్టప్రకారం నోటీసు ఇచ్చి గడువు దాటిన వెంటనే దాని పరిష్కారానికి కృషి చేయాలని ఆదేశించారు. రెవిన్యూ సర్వీసులు ఒక్కటి కూడా బియాండ్ ఎస్ఎల్ఏ పరిధి దాటరాదన్నారు. చుక్కల భూములు ఇనాం భూములు ఫ్రీ హోల్డ్ రిజిస్ట్రేషన్ పరిశీలన వేగంగా, పారదర్శకంగా పక్కాగా విచారణ చేసి పరిష్కరించాలని సూచించారు. ఏదైనా తిరస్కరిస్తే అందుకు సంబంధించి సరైన కారణాలు పేర్కొనాలన్నారు. ఏదైనా భూముల సర్వే కొరకు దరఖాస్తులు అందితే... ప్రభుత్వ భూములు, చెరువులు, కుంటలు పోరంబోకు తదితరాలకు ఉచితంగా సర్వే చేయాలన్నారు. పట్టా భూములు, ప్రైవేట్ భూములకు సంబంధించి ఎఫ్ లైన్ దరఖాస్తు ఫీజు కట్టించి నిర్ణీత కాల పరిధిలోగా సర్వే పూర్తి చేయాలన్నారు. సీఎంఓ, పిజిఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కారంలో నందలూరులో ప్రగతి బాగుందని అభినందించారు.రాజంపేటలో ఎక్కువ శాతం పెండింగ్ ఉందని, కొన్ని దరఖాస్తులు దాదాపు 40 రోజులు పైగా పెండింగ్లో ఉండడం పై తాసిల్దారు వీఆర్వోల పనితీరుపై అసంతృప్తి వ్యక్తపరిచారు. పనితీరు మెరుగుపరుచుకోకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఒకే దేశం ఒకే విద్యార్థి నినాదంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అపార్ ఐడి జనరేషన్‌ను వందశాతం పూర్తి చేయాలన్నారు. ఇందుకోసం విద్యార్థుల ఆధార్ నెంబరు, ఆధార్‌లోని పుట్టిన తేదీ, స్కూల్ రికార్డులో ఉన్న పుట్టిన తేదీ మ్యాచ్ అయితే అపార్ ఐడి జనరేట్ అవుతుందన్నారు. వీఆర్వో, పంచాయతీ సెక్రెటరీ వారి పరిధిలోని ప్రతి కాలేజీ, స్కూల్ తప్పనిసరిగా సందర్శించాలి. ఎంత మందికి ఐడి జనరేట్ అయింది, ఎంతమందికి కాలేదన్న వివరాలు తెలుసుకొని, ఎవరికైతే డేట్ అఫ్ బర్త్ సర్టిఫికెట్ లేక ఇంకనూ అపార్ ఐడి జనరేట్ కాలేదో... అలాంటివారికి పంచాయతీ సెక్రటరీలు రికార్డు మేరకు లేట్ బర్త్ సర్టిఫికేట్ ఇవ్వాలని ఆదేశించారు. ఒకవేళ రికార్డు లేకపోతే నాన్ అవైలబిలిటీ సర్టిఫికెట్ ఇచ్చి, వాళ్ల చేత లేట్ బర్త్ సర్టిఫికెట్ కొరకు దరఖాస్తు చేయించాలి. వీఆర్వోలు

2

గండికోట, రాజోలి ముంపు వాసులకు పరిహారం చెల్లించాలి - ఎమ్మెల్సీ పిఆర్

విశాలాంధ్ర-జమ్మలమడుగు : గండికోట ప్రాజెక్టు, రాజోలి రిజర్వాయర్ క్రింద గ్రామల రైతులకు వెంటనే ప్రభుత్వం పరిహారం చెల్లించాలని ఎమ్మెల్సీ పొన్నపురెడ్డి రామసుబ్బారెడ్డి పేర్కొన్నారు. బుధవారం శాసనమండలి సమావేశాల్లో ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి మాట్లాడుతూ కొండాపురం మండలం గండికోట ప్రాజెక్టులో 22 గ్రామాల గాను మొదటి విడత 14 గ్రామాల ప్రజలకు ఒక్కొక్కరికి 06 లక్షల 75 వేల రూపాయలు పరిహారం చెల్లించడం జరిగిందన్నారు. రెండో విడుదల 8 గ్రామాలకు పది లక్షల రూపాయలు పరిహారం గత ప్రభుత్వం చెల్లించిందని తెలిపారు. అయితే మొదటి విడతలో 14 గ్రామాలకు గాను 9700 మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికి మూడు లక్షల 25 వేల ప్రకారం సుమారు 500 కోట్లు చెల్లించాల్సిన పరిహారం పెండింగ్లో ఉందన్నారు. రాజోలి రిజర్వాయర్ క్రింద ముంపు గురైన గ్రామాల రైతులకు సంబంధించి నాలుగు వేల ఎకరాల వ్యవసాయ భూమి ఉందన్నారు. ఎకరానికి 12 లక్షల 50 వేల రూపాయలు పరిహారం చెల్లించుటకు రెండు సంవత్సరాల కింద అవార్డు పాస్ చేయడం జరిగిందని తెలిపారు. కానీ ఆ ప్రాంత రైతులకు ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, మంత్రి లోకేష్ కడప జిల్లా పర్యటనకు వచ్చినప్పుడు రాజోలి ముంపు రైతులకు 12.50 లక్షలు సరిపడవని పరిహారం పెంచుతామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఇచ్చిన మాట ప్రకారం కూటమి ప్రభుత్వం రాజోలి రిజర్వాయర్ ముంపు గ్రామాల రైతులకు పరిహారం పెంచి అందించాలని డిమాండ్ చేశారు. ఈ బడ్జెట్ లోనే గండికోట ప్రాజెక్ట్, రాజోలి రిజర్వాయర్ ముంపు వాసులకు పరిహారం అందించాలని కోరారు.

వైసీపీ సోషల్ మీడియా కార్యకర్తలపై సునీతారెడ్డి కీలక నిర్ణయం

విశాలాంధ్ర-పులివెందుల: వైసీపీ ప్రభుత్వ హయాంలో తన గురించి వైసీపీ సోషల్ మీడియాలో అభ్యంతకర పోస్టులు పెట్టిన కార్యకర్తలపై మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి కుమార్తె కీలక నిర్ణయం తీసుకున్నట్లు విశ్వసనీయ సమాచారం. గతంలో తనపై వైసీపీ సోషల్ మీడియా కార్యకర్త వర్రా రవీంద్రారెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేస్తూ అసభ్యకర పోస్టులు పెట్టిన విషయం వివిధ మాధ్యమిక ప్రసారాలల్లో వైరలైంది. ఈ విషయమై హైదరాబాద్ సైబర్ క్రైమ్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినా తెలంగాణా పోలీసులు పట్టించుకోలేదన్న చర్చ నడిచింది. గత ప్రభుత్వ హయాంలో తమను లక్ష్యంగా చేసుకొని సోషల్ మీడియాలో తీవ్ర అభ్యంతరకర పోస్టులు పెట్టిన వారిపై పోలీస్ కేసు నమోదు చేయాలని మాజీ మంత్రి వైయస్ వివేకానంద రెడ్డి కుమార్తె సునీత నిర్ణయించుకొని బుధవారం కడప జిల్లాలోని పులివెందుల పోలీస్ స్టేషన్‌కు చేరుకోనున్నట్లు ప్రచారం నడిచింది. మాజీ సీఎం జగన్ సతీమణి వైయస్ భారతి పిఏ వర్రా రవీంద్రారెడ్డితో పాటు పలువురిపై ఆమె పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిసింది. సోషల్ మీడియాలో పోస్టులపై గతంలోనే హైదరాబాదు సైబర్ క్రైమ్ పోలీసులకు

2

సొంతింటి కల సాకారానికి దూరం.!

ప్రభుత్వ లేఅవుట్‌లో మౌలిక వసతులు కరువు
ప్రత్యేక నిధులతోనే సాధ్యం
ఎమ్మెల్యే 'ఆది' స్పందించాలని వినతి

విశాలాంధ్ర-యర్రగుంట్ల : స్థానిక పురపాలిక పరిధి ప్రొద్దుటూరు రోడ్డులోని ప్రభుత్వ లేఅవుట్‌లో ప్రభుత్వం కేటాయించిన స్థలాల్లో ఇళ్లను నిర్మించుకున్న వారి రోదన అరణ్యరోదనగా మారింది.ఈ కాలనీకి సంబంధించి అవసరమైన మౌలిక వసతులను కల్పించడంలో ప్రభుత్వం కాలయాపన చేస్తుండడంతో మురుగుకాలువలు, సిమెంటు రోడ్లు, వీధి దీపాలు వంటి వసతులు లేకపోవడంతో ఇక్కడి నివాసితులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ లేఅవుట్‌లో రాష్ట్ర ప్రభుత్వం 1150 మందికి ఇళ్ల స్థలాలు కేటాయించగా కేంద్ర ప్రభుత్వం రూ.1.80 లక్షల వంతున ఇళ్లు మంజూరు చేసింది. అలాగే ఇక్కడే టిడ్కో గృహ సముదాయాల్లో మరో 1584 మందికి సొంతింటి సౌకర్యం కల్పించింది. లబ్దిదారుల కోసం అప్పటి టీడీపీ ప్రభుత్వం మంత్రి చదిపిరాళ్ల ఆదినారాయణరెడ్డి చొరవతో 30 ఎకరాలను రైతుల నుండి కొనుగోలు చేయగా గత వైసీపీ ప్రభుత్వ హయాంలో మరో పది ఎకరాలను కర్షకుల నుండి కొనుగోలు చేశారు. ప్రస్తుతం ఇక్కడ ప్రభుత్వ సహకారంతో సొంతంగా ఇళ్లు నిర్మించుకున్న వారు సుమారు 30 కుటుంబాలు నివసిస్తున్నాయి. వీరి ఇళ్ల వద్ద మాత్రమే పురపాలిక అధికారులు వీధి దీపాలను అమర్చారు. రాత్రి సమయాల్లో మిగతా ప్రాంతమంతా గాఢాంధకారం నిండుకుని ఉంటుంది. మిగతా లబ్దిదారులు కూడా తమ గృహ నిర్మాణాలను పూర్తి చేసుకొని గృహ ప్రవేశం చేసేందుకు ఆసక్తిగా ఉన్నప్పటికీ మౌలిక వసతులు లేకపోవడంతో వెనకడుగు వేయాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ విషయాన్ని మంగళవారం లేఅవుట్‌ను సందర్శించిన సాక్షాత్తు గృహ నిర్మాణశాఖ ప్రాజెక్టు డైరెక్టర్ (పీడీ) రాజారత్నం ఎదుట వాపోయిన పరిస్థితి కనిపించింది.మౌలిక వసతుల కల్పనకు అవసరమైన నిధులు స్థానిక పురపాలికలో లేని కారణంగా రాష్ట్ర ప్రభుత్వమే ప్రత్యేక నిధులను మంజూరు చేయాల్సిన ఆవశ్యకత ఉంది. ఈ నేపథ్యంలో స్థానిక ఎమ్మెల్యే చదిపిరాళ్ల ఆదినారాయణరెడ్డి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి నిధుల మంజూరుకు కృషి చేస్తే ప్రయోజనం ఉంటుందని పలువురు అంటున్నారు. ఆ దిశగా ఎమ్మెల్యే చర్యలకు ఉపక్రమిస్తే పేదల సొంతింటి కల సాకారం అయినట్లు అవుతుందని పట్టణవాసులు అభిప్రాయ పడుతున్నారు.

నాగ రత్నమ్మకు రాష్ట్ర ఉత్తమ అవార్డు

విశాలాంధ్ర-పెద్దమండ్యెం : మండలంలోని సిద్దవరం పంచాయతీ కస్తూరిభా గాంధీ బాలిక విద్యాలయంలో ఇంగ్లీష్ టీచర్‌గా పనిచేస్తున్న నాగరత్నమ్మకు రాష్ట్రంలో ఉత్తమ టీచరు అవార్డును ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా అందుకున్నారు.ఆమె సర్వీస్ 16 సంవత్సరాల సర్వీస్‌లో 2014లో జిల్లా ఉత్తమ అవార్డు కలెక్టర్ చేతుల మీదుగా అందుకున్నారు. అలాగే 2018లో రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అప్పటి విద్యాశాఖ మంత్రి గంటా శ్రేనివాస్‌రావు చేతుల మీదుగా అందుకున్నారు. మనసలంలో పని చేస్తున్న నాగా రత్నమ్మ అవార్డు రావడంతో మండల ఏంఈఓ, కస్తూరభా గాంధీ బాలికా విద్యాలయం స్పెషల్ ఆఫీసర్ కుమారి, ఉపాధ్యాయులు ఆమెకు అభినందనలు తెలిపారు.ఇలాగే ఎన్నో అవార్డులు అందుకోవాలన్నారు. మన కళాశాలలో పని చేస్తున్న ఆమెకు అవార్డు రావడం.మాకు చాలా ఆనందంగా ఉందని సంతోషం వ్యక్తం చేశారు.

నిష్పక్షపాతంగా పిజిఆర్ఎస్ దరఖాస్తులను పరిష్కరించాలి

(మొదటి పేజీ తరువాయి)

లేట్ బర్త్ సర్టిఫికెట్ జారీ కొరకు నోటరీని అడగవద్దని కలెక్టర్ స్పష్టంగా పేర్కొన్నారు. ఎవరైనా నోటరీ అడిగినట్లు తమ దృష్టికి వస్తే తప్పనిసరిగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఒకటి నుంచి 10వ తరగతి వరకు స్కూల్ రికార్డ్ మరియు తల్లిదండ్రులు లేదా సంరక్షకుల స్వీయ ధ్రువీకరణ పత్రం తీసుకొని లేట్ బర్త్ సర్టిఫికెట్ కొరకు తాసిల్దార్ మరియు ఆర్డీవోలకు పంపాలని సూచించారు. విద్యార్థులకు అపార్ ఐడి నిమిత్తం తల్లిదండ్రులు మీ చుట్టూ తిరగరాదు. మానవతా దృక్పథంతో పని చేయాలన్నారు. ఇందుకు హెచ్ఎంలు, ఎంఈఓలు పంచాయతీ సెక్రెటరీ వీఆర్వో తాసిల్దార్లు, ఎంపీడీఓలతో పూర్తిగా సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. హౌస్ వర్డ్ జియో ట్యాగింగ్‌లో నందలూరు 77 శాతం, రాజంపేట 64 శాతం ప్రగతిలో ఉన్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. రాజంపేట మండలం జియో ట్యాగింగ్ అంశంలో వెనకబడి ఉండడంపై ఇంజనీరింగ్ అసిస్టెంట్ల వారీగా సమీక్షించి వెనుకబాటు గల కారణాలను అడిగి తెలుసుకుని, తీసుకోవాల్సిన చర్యలపై తగు సూచనలు జారీ చేశారు. అలాగే బిఎల్, ఎల్ఎల్, ఆర్ఎల్, ఆర్సి వారీగా ప్రగతిని సమీక్షించారు. ప్రతివారం స్టేజి వారీగా ప్రగతి సాధించాలన్నారు. గృహ నిర్మాణ ప్రగతి పై రెండు రోజులకు ఒకసారి ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో సమీక్షించాలని ఎంపీడీవోకు సూచించారు. ఇట్లు నిర్మించుకోవడంలో ఎవరికైనా ఆర్థిక సమస్య ఉంటే.. మహిళా సంఘాలలో వారికి రుణాలు ఇప్పించాలన్నారు. ఒకవేళ ఇప్పటికే రుణం పొంది ఉంటే అర్హత మేరకు మరల రుణం ఇప్పించేందుకు కృషి చేయాలి. ఇండ్లన్నింటిని త్వరగా నిర్మించుకునేలా లబ్ధిదారులను ప్రోత్సహించాలని సూచించారు. ఎవరైనా లబ్ధిదారుకు ఇదివరకే ఇండ్లు ఉండి మరలా స్థలం పొంది ఇల్లు కట్టకుండా ఉంటే పంచాయతీ సెక్రటరీ, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, ఏపిఎం, వీఆర్వో క్షేత్రస్థాయిలో తగు విచారణ చేసి సరైన ఆధారాలతో నివేదిక సమర్పించిన పిదప సదరు పట్టాను రద్దు చేయాలని తాసిల్దార్ కు సూచించారు. ఇళ్ల నిర్మాణానికి సిమెంటు స్టీల్ సమస్య లేదని.. ఎప్పటికప్పుడు బిల్లులు చెల్లించాలని సూచించారు.ఎక్కడైనా ఇసుక రీచులలో మిషన్లు, జెసిబి లు పెడితే వాటిని సీజ్ చేసి... అధిక మొత్తంలో పెనాల్టీలు విధించాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. పల్లె పండుగలో చేపట్టిన పనులన్నింటినీ వేగవంతంగా 100 శాతం గ్రౌండింగ్ పూర్తి చేసి.. సంక్రాంతి లోగా నాణ్యతగా పనులన్నింటినీ పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. ఆయా అంశాలలోని లక్ష్యాలను చిత్తశుద్ధితో బాధ్యతాయుతంగా పూర్తిచేసి... ప్రభుత్వానికి, జిల్లాకు, మండలానికి మంచి పేరు తీసుకురావాలని అధికారులతో కలెక్టర్ పేర్కొన్నారు.అంతకు ముందుగా సర్వే రాళ్ల మార్ఫింగ్ అంశంలో భాగంగా నందలూరు మండలంలో సర్వే పూర్తయిన నల్లదిమాయపల్లె గ్రామంలో సర్వే రాయిపై ఉన్న భూహక్కు భూ రక్ష అక్షరాలు, బొమ్మలు మిషన్‌తో చెరిపి వేసే పనిని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా మొత్తం ఎన్ని సర్వే రాళ్లు ఉన్నాయని కలెక్టర్ ప్రశ్నించగా... మొత్తం 780 సర్వే రాళ్లు ఉన్నాయని వాటన్నింటిపై ఉన్న అక్షరాలు, బొమ్మలు చెరిపి వేయడం జరుగుతుందని సర్వే శాఖ ఏడి కలెక్టర్‌కు వివరించారు. నిర్దిష్ట కాల ప్రకారం పనిని పూర్తి చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులతో పేర్కొన్నారు. ఈ సమావేశంలో రాజంపేట ఇన్చార్జి ఆర్డీవో లీలారాణి, సర్వే ఏడి భరత్ కుమార్, డిఆర్డిఏ పిడి సత్యనారాయణ తాసిల్దార్లు, ఎంపీడీఓలు, మండల ఇంజనీరింగ్ అధికారులు, మండల సర్వేయర్లు, ఎంఈఓలు, వీఆర్వో, పంచాయతీ సెక్రటరీలు, సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్లు, మండల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థిని కొట్టడంపై డిప్యూటీ డిఇఓ శివ ప్రకాష్ రెడ్డి విచారణ

విశాలాంధ్ర-సుండుపల్లె :మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను బుధవారం రాయచోటి డిప్యూటీ డిఇఓ శివ ప్రకాష్ రెడ్డి తనిఖీ చేశారు. మంగళవారం ఓ విద్యార్థికి ఉపాధ్యాయుడు కొట్టడం పై ఆయన విచారణ చేపట్టారు. పాఠశాలలోని ఉపాధ్యాయులతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. అనంతరం విద్యార్థుల తల్లితండ్రులతో ఆయన మాట్లాడి సూచనలు సలహాలు అందజేశారు. విద్యార్థిని కొట్టిన ఉపాధ్యాయుడిని మందలించారు. క్రమశిక్షణతో కూడిన విద్యను అందించాలి అంతేగాని విద్యార్థులపై ఇష్టారాజ్యంగా ప్రవర్తించడం సమంజసం కాదన్నారు. విచారణ నివేదికలను మన కలెక్టర్ డీఈఓలకు అందజేస్తామన్నారు, ఇలాంటి ఘటనలు మరోసారి జరగరాదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు వెంకటేష్ నాయక్, రవీంద్ర నాయక్, హెడ్మాస్టర్ జయన్న, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

విధేయతకు పట్టం..వెల్లువెత్తిన అభినందనలు

ఆర్యవైశ్య రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్‌గా సుముచిత స్థానం

విశాలాంధ్ర- అట్లూరు:విశ్వనీయత విధేయతకు గత 13 ఏళ్ల పాటు టిడిపిలో మొక్కవోని దీక్షతో పార్టీ అభివృద్ధికి విశేష కృషి చేసిన తుమ్మలపల్లి గ్రామం కోడూరు మండలం ఉపాధ్యక్షులు పరిటాల వెంకటసుబ్బయ్యకు రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ పదవి కేటాయించడంపై హర్షాదిరేఖలు వ్యక్తం అవుతున్నాయి. నియోజకవర్గంలో ఆర్యవైశ్య సంఘంలో వివాద రహితుడిగా సౌమ్యడిగా పేరుగాంచిన పరిటాల వెంకటసుబ్బయ్యకు రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొ రేషన్ డైరెక్టర్ స్థానం దక్కడంపై ఆర్యవైశ్య సంఘాలు ఆయన సమకాలీలకులు ఆనందం వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీలో కార్యకర్త స్థాయి నుంచి ఉన్నత పదవుల్లో ఉన్న ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తారని వెంకటసుబ్బయ్యకు పేరు ఉంది. ఈ నేపథ్యంలో గత ప్రభుత్వంలో అధికారంలో ఉన్న అదే గ్రామానికి చెందిన వైసిపి నాయకులు తనకున్న 2.5 ఎకరాల భూమిని ఆక్రమించుకున్నతెలుగుదేశం పార్టీలో ఎదగడం తిరగడం జీర్ణించుకోలేక వైసిపి నాయకులు బలవంతంగా తన భూమిని ఆన్లైన్ చేసుకుని ఆక్రమించుకున్నారు. అయినా మొక్కవోని దీక్షతో పార్టీని వీడకుండా ఎన్ని అడ్డంకులు సృష్టించిన పార్టీలోనే ఉంటూ తనకు కేటాయించిన పనిని తూచా తప్పకుండా పనిచేసుకుంటూ ముందుకు వెళ్లే వారిని రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ ఉపాధ్యక్షులు కొత్తపు మునిరెడ్డి సూచనలు సలహాలు తీసుకొని పార్టీని ప్రతి వ్యక్తిని భాగస్వామ్యం చేసి తన మార్కును సంపాదించుకున్నారు. సేవా కార్యక్రమంలో ముందుండే ఆర్యవైశ్య నాయకుడు పరిటాల వెంకటసుబ్బయ్య రాజకీయాల్లో తనకు కేటాయించిన పదవికి వన్నె తెస్తారని విశ్లేషకులు తనఅభిప్రాయం ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ గా ప్రకటిం చడంపై జిల్లా వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఆర్యవైశ్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కడప జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షులుగా కూడా పనిచేశానని పరి టాల వెంకటసుబ్బయ్య తనకు కేటాయించిన రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్‌గా పదవి రావడానికి సహకరించిన తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు రెడ్డి, మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, నియోజకవర్గ సమన్వయకర్త రితీష్ రెడ్డి, నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మంచూరు సూర్యనారాయణ రెడ్డి, రాష్ట్ర పంచాయతీరాజ్ చాంబర్ ఉపాధ్యక్షులు కొత్తపు మునిరెడ్డిలకు ధన్య వాదాలు తెలిపారు. అనంతరం అట్లూరుమండలంలోని సోమేశ్వరం గ్రామానికి చేరు కోగా తన అభిమాని కి రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ పదవి రావడం తనకు ఎంతో సంతోషాన్నిచ్చిందని పరిటాల వెంకటసుబ్బయ్యకు శుభాకాంక్షలు తెలిపి ఘనంగా దృశ్యాలువతో సన్మానించారు. అలాగే తంబల గొంది సర్పంచ్ కొత్తపు లోకేశ్వరి శుభాకాంక్షలు తెలిపారు.

వైసీపీ సోషల్ మీడియా కార్యకర్తలపై సునీతారెడ్డి కీలక నిర్ణయం

(మొదటి పేజీ తరువాయి)

వర్రా రవీంద్రారెడ్డిపై సునీత రెడ్డి ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే. అయితే వైయస్ సునీత చేసిన ఫిర్యాదు పై గతంలో సైబర్ క్రైమ్ పోలీసులు ఎటువంటి చర్యలు తీసుకోలేదన్న సంగతి అందరికీ తెలిసిందే. నాటి జగన్ ప్రభుత్వం సూచనల మేరకు టిఆర్ఎస్ ప్రభుత్వం ఏ చర్యలు తీసుకోలేదని ఓ వాదన తెరపైకి వచ్చింది. వైసీపీ సోషల్ మీడియా కార్యకర్తలపై ఆమె పులివెందుల స్టేషన్‌లో ఫిర్యాదు చేయనున్నట్లు తెలిసింది. ఎన్డీయే ప్రభుత్వంలోనైనా తనకు న్యాయం జరుగుతుందని ఆమె ఆశాభావం వ్యక్తంచేసినట్లు తెలియవచ్చింది.

18న తాసిల్దార్ కార్యాలయం ఎదుట సీపీఐ ఆందోళన

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: సిపిఐ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా ఈనెల 18వ తేదిన ఎన్నికల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన వాగ్దానాల మేరకు పట్టణ ప్రజానీకానికి రెండు సెంట్లు ఇంటి స్థలం, గ్రామీణ ప్రాంతాల ప్రజానీకానికి మూడు సెంట్లు ఇంటి స్థలాల్లో ఇల్లు నిర్మించి ఇస్తామన్న వాగ్దానాన్ని అమలు చేయాలని కోరుతూ ప్రజల ద్వారా అర్జీల కార్యక్రమం ఆందోళన నిర్వహిస్తున్నట్లు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బి.రామయ్య తెలిపారు. బుధవారం సీపీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రామయ్య మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ఎన్నికల వాగ్దానాలలో జగనన్న ఇచ్చిన సెంటు స్థలాన్ని రద్దుచేసి రెండు సెంట్లు పట్టణ ప్రజానీకానికి మరియు గ్రామాల ప్రజానీకాలకు మూడు సెంట్ స్థలము ఇచ్చి అందులో ఇంటి నిర్మాణం చేపట్టి ఇస్తామని తమ కూటమిని నమ్మమని ఎన్నికల్లో గెలిపించమని కోరారు అన్నారు. ఆ మేరకు కూటమి ప్రభుత్వాన్ని అధికారంలోకి నిలబెట్టిన ప్రజల కోసం కూటమి ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోలేదన్నారు. ఈ దశలో సిపిఐ రాష్ట్ర వ్యాప్తంగా జగనన్న కాలనీలో మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని అలాగే రెండు సెంట్ల స్థలముగా మార్చి ఇవ్వాలని, అలాగే భవన నిర్మాణ ఖర్చులు పెరిగిన నేపథ్యంలో ఐదు లక్షల రూపాయలు ఇంటి నిర్మాణాలకు చేపట్టాలని అందుకు ప్రభుత్వం ఈ అసెంబ్లీ సమావేశాల్లో తీర్మానాలు చేసి నిధులు కేటాయించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. 18వ తారీఖున అర్హులైన లబ్ధిదారులంతా స్వయంగా అర్జీలు తీసుకొని స్థానిక తాసిల్దార్ కార్యాలయం ఎదుటికీ రావాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఏరియా కార్యదర్శి పి సుబ్బరాయుడు, సమితి సభ్యులు డి శివారెడ్డి, ప్రమీల సుజాత తదితరులు పాల్గొన్నారు.

ఎర్రగుంట్లకు పరుగో..పరుగు..!

కొన్ని మాసాలుగా ఇదే తంతు

కిక్కిరిసిన మండల పరిషత్ కార్యాలయం

సపర్యలు చేయలేక అవస్తలు

విశాలాంధ్ర-యర్రగుంట్ల:కమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని వీరపునాయునిపల్లె మండల పరిషత్ కార్యాలయంలో వీడియో కాన్ఫరెన్స్‌కు (వీసీ) అవసరమైన సదుపాయానికి తాత్కాలిక బ్రేకులు పడిన నేపథ్యంలో గత కొన్ని మాసాలుగా ఈ మండలానికి చెందిన మండల పరిషత్ అభివృద్ధి అధికారితో పాటు (ఎంపీడీఓ) 20 గ్రామ పంచాయతీల కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు ఎర్రగుంట్లకు పరుగులు తీస్తున్న వైనం ఆశ్చర్యం కలిగిస్తోంది. వీరపునాయునిపల్లె మండల పరిషత్ కార్యాలయంలో వీడియోకాన్ఫరెన్స్ సౌకర్యం ఉంది. అయితే సదరు ఇంటర్నెట్‌కు రీఛార్జి చేయకపోవడమో లేక సాంకేతిక కారణమో తెలియదు గానీ కొన్ని మాసాలుగా వీడియోకాన్ఫరెన్స్ సమయాల్లో ఎర్రగుంట్ల మండల పరిషత్ కార్యాలయానికి రావడం పరిపాటిగా మారింది. బుధవారం పంచాయతీ రాజ్ కమీషనర్ వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ నేపథ్యంలో ఎర్రగుంట్ల, వీరపునాయునిపల్లె మండలాలకు చెందిన అధికారులు, సిబ్బంది సుమారు 80 మందితో ఇక్కడి కార్యాలయం కిక్కిరిసి పోయింది. కింది స్థాయి సిబ్బంది వీరందరికీ సపర్యలు చేయలేక అవస్థలు పడిన దృశ్యం స్పష్టంగా కనిపించింది. వీరపునాయునిపల్లె మండలంలో అంతమంది అధికారులు, సిబ్బంది ఉండగా సదరు వీసీ యంత్రాన్ని బాగుచేసుకోలేకపోవడం, ఈ విషయాన్ని ఉన్నతాధికారులకు నివేదించకపోవడం ఏమిటన్న ప్రశ్న సర్వత్రా నెలకొంది. నవ్విపోదురు గాక నాకేటి సిగ్గన్న తరహాలో ప్రభుత్వ యంత్రాంగాలు పనిచేస్తున్నాయని అనడానికి ఇది ఒక తార్కాణంగా నిలుస్తోందని చెప్పవచ్చు.

హోమ్ గార్డు కుటుంబానికి రూ.2.5 లక్షల ఆర్థిక సాయం

విశాలాంధ్ర-కడప : కమలాపురం పి.ఎస్ లో హెూమ్ గార్డుగా విధులు నిర్వర్తిస్తూ రోడ్డు ప్రమాదంలో మరణించిన పి.ఆంజనేయులు నాయక్ కుటుంబానికి జిల్లా ఇంచార్జ్ ఎస్.పి వి.విద్యాసాగర్ నాయుడు ఆదేశాల మేరకు రూ.2.5 లక్షల ఆర్థిక సాయాన్ని జిల్లా అదనపు ఎస్.పి(పరిపాలన) కె.ప్రకాష్ బాబు బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో అందచేశారు. పోలీసు వితరణ నిధి నుండి ఈ ఆర్థిక సాయం అందచేశారు. హెూంగార్డ్ ఆంజనేయులు నాయక్ మాతృమూర్తి పి.ధార్మికి జిల్లా అదనపు ఎస్.పి ఆర్థిక సాయం అందచేశారు.ఈ సందర్భంగా అదనపు ఎస్.పి హోంగార్డు ఆంజనేయులు నాయక్ కుటుంబ యోగక్షేమాలు విచారించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీస్ కార్యా లయ పరిపాలనాధికారి ఎన్.జ్యోతి, పోలీస్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు దూలం సురేష్, సూపరింటెండెంట్ శ్రీనివాసులు నాయక్, జూనియర్ అసిస్టెంట్ మహజబీన్ పాల్గొన్నారు.

ఫైలేరియా వ్యాధి క్యూలెక్స్ దోమ కాటు ద్వారా వ్యాప్తి

విశాలాంధ్ర-పులివెందుల: లింగాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని చిన్నకూడాలలో బోధవ్యాధిపై సర్వే ప్రారంభించినట్లు మలేరియా సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంగళవారం రాత్రి పెద్ద కూడాల గ్రామంలో రక్తపూతల సేకరణ చేయడం జరిగిందన్నారు. ప్రతి సంవత్సరం నవంబర్ నెలలో మండలానికి రెండు గ్రామాలను ఎంపిక చేసి బోధవ్యాది కి సంబంధించి రక్తపూతల సేకరణ చేయడం జరుగుతుందన్నారు. ఫైలేరియా వ్యాధి క్యూలెక్స్ దోమ కాటు ద్వారా వ్యాపిస్తుందన్నారు.. ఈ వ్యాధి ప్రాణాంతకం కాకపోయినప్పటికీ తీవ్రమైన శారీరక తద్వారా మానసిక ఇబ్బందులను కలుగజేస్తుందన్నారు. నియంత్రణ:సంవత్సరానికి ఒక మోతాదుడి.ఇ.సి, ఆల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలన్నారు.మురుగు కాలువలో చెత్తాచెదారం లేకుండా చూడాలి దోమలు పెరగకుండా చర్యలు తీసుకోవాలని సిద్దయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో పి.హెచ్.ఎన్. కుసుమ కుమారి. సూపర్ వైజార్. హషియా బేగం. యం.ఎల్. హెచ్.పి./సి.హెచ్.ఓ. రేవతి, ఆరోగ్య కార్యకర్త నాగేశ్వరీ, ఆశా కార్యకర్త సౌభాగ్యమ్మ పాల్గొన్నారు.

ఆయుర్వేద మెడిసిన్‌పై అవగాహన

విశాలాంధ్ర-వేంపల్లి: స్థానిక వైయస్సార్ వివేకానంద గవర్నమెంట్ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్స్ ఆధ్వర్యంలో హెల్త్ అవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి యోగాంజనేయులు తెలియజేసినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతో పాటు ఆరోగ్యం కూడా చాలా ముఖ్యమని, నిత్యము ఆచరించవలసిన పనులను గురించి వివరించారు. వైస్ ప్రిన్సిపాల్ ఎస్ నాగేంద్ర మాట్లా డుతూ ఆరోగ్యమే మహాభాగ్యం అని మనం ఆచరించవలసిన హెల్త్ డైట్ గురించి విద్యార్థులకు వివరించారు. ఎమ్ఐ లైఫ్ స్టైల్ గ్లోబల్ ప్రైవేట్ లిమిటెడ్ లిమిటెడ్ కోఆర్డినేటర్ వి సాయి కీర్తన మాట్లాడుతూ ఆయుర్వేదం ద్వారా తయారు చేయబడిన మెడిసన్ ఉపయోగించడం వలన ఎటువంటి సైడ్ ఎఫెక్ట్స్ లేకుండా హెల్త్ త్వరగా నయమవుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ పి విశ్వనాథ్, పి సుజాత డిస్టిక్ కోఆర్డినేటర్, ఎం ఐ మార్కెటింగ్ గ్లోబల్ ప్రైవేట్ లిమిటెడ్ సిబ్బంది,ఎన్ ఎస్ ఎస్ పి ఓ డాక్టర్ సి మల్లేశ్వరమ్మ,షేక్ షఫీ ఉద్దీన్, బి.రామకృష్ణ, అధ్యాపక, అధ్యాపకేతర బృందం, ఎన్ఎస్ఎస్ వాలంటరీస్, విద్యార్థిని, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పట్టణ సుందరీకరణకు సహకరించండి

మున్సిపల్ కమిషనర్ వివి నరసింహారెడ్డి

విశాలాంధ్ర - బద్వేలు : స్థానిక నెల్లూరు రోడ్ తాత్కాలిక ఆక్రమిత నిర్మాణాలను,రోడ్డు కనిపించని విధంగా ఏర్పాటు చేసుకున్న బోర్డులు,వ్యాపార ప్రకటనలతో కూడిన బోర్డులను తీసివేయించడంజరిగింది. రోడ్డు అంచులలో పెట్టిన కట్టెలు ఆక్రమిత కట్టడాలు తొలగించడం జరిగింది. చెత్త రోడ్డు పైన వేసినందుకు ముగ్గురు షాప్ యజమానులకు 1000/- చొప్పున జరిమానా విధించడం జరిగింది. రెండు మూడు రోజులలో ఖాళీ స్థలాలలోని పిచ్చి మొక్కలు ,కంప చెట్లు స్వచ్ఛంధంగా తొలగించుకోవాలని సూచించారు. అనుమతులు లేకుండా ఎలాంటి కట్టడాలు కట్టరాదన్నారు రోడ్లపైన చెత్త ఎట్టి పరిస్థితుల్లో వేయకుండా కేటాయించిన చెత్త సేకరణ వాహనాల్లో మాత్రమే వేయవలెను పట్టణ పరిశుభ్రతకు ప్రతిఒక్కరూ తోడ్పడవలసినది గా విజ్ఞప్తి చేయడమైనది పురపాలక సంఘానికి చెల్లించవలసిన అన్నీ రకాల పన్నులు సకాలంలో చెల్లించాలని కోరారు.

ముంపు - కంపు నుండి కడపను కాపాడండి

కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : కడప జిల్లా కేంద్రమైన కడప నగరాన్ని భారీ వర్షాలకు ముంపు బారి నుండి రక్షించాలని అదేవిధంగా కంపు బారీ నుండి కూడా కాపాడాల్సిన బాధ్యత తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం, కడప కార్పొరేషన్ వైసీపీ పాలకవర్గం పై ఉందని ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి పటాన్ మహమ్మద్ అలీఖాన్ హెచ్చరించారు. కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సాధారణ వర్షపాతానికి కూడా కడప నగరం రోడ్లు జలమయం అవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే పలుమార్లు జలప్రళయం సంభవించినప్పటికీ జిల్లా యంత్రాంగం , కడప నగరపాలక సంస్థ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. భారీ వర్షాలకు కడపలోని లోతట్టు ప్రాంతాలు, స్థానిక ప్రజలు భయభ్రాంతులకు లోనవుతున్నారన్నారు. గత ప్రభుత్వహయాంలో సుమారు రూ.69 కోట్ల అంచనాతో నగరంలోని వివిధ ప్రాంతాల్లో 23 ప్రధాన వరద కాలువల నిర్మాణం చేపట్టడానికి సంకల్పించారన్నారు. పారిశుధ్యంనిర్వహించడంలో కడప మేయర్ సురేష్ బాబు విఫలమవుతున్నారని ఆరోపించారు. కడప తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే మాధవి రెడ్డి, కడప మేయర్ సురేష్ బాబు మధ్య ఆధిపత్య పోరు జరుగుతోందని విమర్శించారు. ఈ సమావేశంలో మాజీ కార్పొరేటర్ ఎం రహమతుల్లా ఖాన్, కాంగ్రెస్ పార్టీ నేతలు చిన్న కులయప్ప, శ్యామలమ్మ, సంజయ్ కాంత ,రఫీ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

రీ సర్వేతో ఏర్పడ్డ భూ సమస్యల పరిష్కారానికి గ్రామసభ

విశాలాంధ్ర- రామాపురం : గ్రామంలో ఇటీవల చేసిన భూ రీ సర్వేలో ఏర్పాటు భూ సమస్యల పరిష్కారం కోసం గ్రామసభ నిర్వహించినట్లు తాసిల్దార్ రామాంజనేయులు పేర్కొన్నారు గ్రామంలో ఇటీవల7749.17 ఎకరాలు రీ సర్వే చేయడం జరిగింది రీ సర్వే సమయంలో రైతుల భూముల్లో కొలతలు తక్కువ చూపించిన ఒకరు భూమి ఒకరికి మారిన గ్రామ సభలో దరఖాస్తు చేసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో రి సర్వే అధికారులు మండల సర్వేయర్ ఆర్ ఐ వీఆర్వో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

విశాలాంధ్ర - మైదుకూరు : మైదుకూరు శాఖ గ్రంధాలయంలో గ్రంథాలయ వారోత్సవాలను ఈనెల14 నుండి20 వరకు నిర్వహించనున్నట్లు గ్రంథాలయ అధికారి కే శ్రీనివాసరావు తెలియజేశారు. 14వ తేదీ గురువారం నెహ్రూ పటానికి పూలమాలలు వేసి నివాళి. 15న పుస్తక ప్రదర్శన.16న హైస్కూల్‌లో విద్యార్థిని విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు ఉంటాయన్నారు. 17న గ్రంథాలయ ఉద్యమ నాయకులు గురించి స్మరించుకుంటామన్నారు. 18న మైదుకూరు హైస్కూల్స్‌లో వకృత్వ పోటీలు,19, మహిళా దినోత్సవం, 20న గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేస్తామన్నారు.

ఏపీ ఎస్పీడీసీఎల్ కడప జిల్లా విజిలెన్స్ సిఐగా నరసింహారెడ్డి

విశాలాంధ్ర-కడప : ఏపీ ఎస్పీడీసీఎల్ కడప జిల్లా విజిలెన్స్ సిఐ గా బుధవారం బాధ్యతలు చేపట్టిన నరసింహారెడ్డి. ఈయన గతంలో ప్రొద్దుటూరు టూటౌన్, కడప చిన్న చౌక్ లో సిఐ గా పని చేశారు.

గ్రంథాలయ వారోత్సవాలను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : పోరుమామిళ్ల గ్రంథాలయంలో నవంబర్ 14 నుండి 20వ తేదీ వరకు జరిగే 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను జయప్రదం చేయాలని గ్రంథాలయ అధికారి ఆఫ్రిది, రాష్ట్రపతి అవార్డు గ్రహీత దాదాపీర్ పిలుపునిచ్చారు. పోరుమామిళ్ల సర్కిల్ పరిధిలోని రెడ్డి కొట్టల ప్రాథమికోన్నత పాఠశాలలో బుధవారం పోస్టర్లు, బ్రోచర్లు, కరపత్రాలు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో పోసా ప్రదీప్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

బ్లాస్టింగ్ నిర్వహణపై అవగాహన

విశాలాంధ్ర-పులివెందుల: వేముల మండలం ఎమ్ తుమ్మలపల్లి యురేనియం తవ్వకాలకు సంబంధించిం బ్లాస్టింగ్ ప్రక్రియ, ఎక్స్ ప్లోసివ్ నిల్వ, రవాణా తదితర అంశాలకు సంబంధించి డిజిఎమ్ఎస్ అప్పల నాయుడు అవగాహన కల్పించారు. అందుకు తడిన సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్ సుమన్ సర్కార్, ఏజెంట్ శ్రీ కిషోర్ భగత్, మైన్ మేనేజర్ బదవత్ శ్రీను,సేఫ్టీ ఆఫీసర్ మ్రోహన్ రెడ్డి, బ్లాస్టింగ్ ఇన్చార్జిలు,భద్రదాస్ ,యన్.వి.రెడ్డి, అసిస్టెంట్ మేనేజర్‌లు వాసుదేవ రెడ్డి ఎలా వర్షన్, రాములు,శ్రీనివాస రావు,, ఫోర్మెన్ లు, బ్లాస్టర్ లు, యుసిఐ ల్ అధికారులు,ఎస్ఎంఎస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

23న నీటి సంఘాల ఎన్నికలు : శిరీష

విశాలాంధ్ర-అట్లూరు: మండల పరిధిలోని గ్రామపంచాయతీ లలోని గ్రామాలలో ఈనెల 23న సాగునీటి సంఘం ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు అట్లూరు ఇంచార్జ్ తాసిల్దార్ శిరీష స్థానిక రెవెన్యూ కార్యాలయంలో బుధవారం ఆమెమాట్లాడుతూ సాగు నీటి సంఘాల ఎన్నికల సందర్భంగా ఓటరు జాబితాలను సరిచూసు కోవాలని తాసిల్దార్ పిలుపునిచ్చారు. 23న మండల పరిధిలోని 11 చెరువు 1 7 9 8 ఎకరాల ఆయకట్టు రైతులకు సంబంధించి సాగునీటి సంఘాల ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు తాసిల్దార్ శిరీష తెలియజేశారు. సాగునీటి సంఘం ఎన్నికలకు సంబంధించి ఓటర్ల జాబితా రెవిన్యూ కార్యాలయం, ఆయా గ్రామాల సచివాలయాలు, ఆయా పంచాయితీ కార్యాలయాల వద్ద అందుబాటులో ఉంచామన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు నాని,దొరబాబు, సుబ్బన్న, వెంకట సుబ్బమ్మ, రెవిన్యూ ఇన్స్పెక్టర్ వెంకటరమణ సీనియర్ అసిస్టెంట్ వేణు కొండయ్య సిబ్బంది పాల్గొన్నారు.

14 నుండి 20 వరకు గ్రంథాలయ వారోత్సవాలు

విశాలాంధ్ర -అట్లూరు: ఈనెల 14 నుండి 20వ తేదీ వరకు గ్రంథాలయ వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు గ్రంథాలయ అధికారి సుధాకర్ తెలిపారు. ఈ సందర్భంగా గ్రంథాలయ వాల్ పోస్టులను హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు అశ్వద్ధారెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు (పీఈటి) రమేష్ యాదవ్, గ్రంథాలయం పాఠకులు మస్తాన్ లుచే గోడపత్రాలను ఆవిష్కరించారు. ఆసక్తి గల విద్యార్థులు తమ పేర్లను గ్రంథాలయంలో నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినిలు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

జమ్మలమడుగు డీఎస్పీగా వెంకటేశ్వరరావు

విశాలాంధ్ర-యర్రగుంట్ల : జమ్మలమడుగు పోలీసు సబ్‌డివిజన్ అధికారిగా (డీఎస్పీ) వెంకటేశ్వరరావు నేడు గురువారం బాధ్యతలు స్వీకరించనున్నారు. ఈయన విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ నుండి జమ్మలమడుగు డీఎస్పీగా బదలీపై వచ్చారు.

15 లోపు రైతులు పంటలు బీమా చేసుకోవాలి

విశాలాంధ్ర- రామాపురం : డిసెంబర్ 15 లోపు రబీ సీజన్లో సాగు చేసే వరి వేరుశనగ పంటలకు రైతులు పంటల బీమా చేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి చంద్ర నాయక్ రైతులకు సూచించారు మండలంలోని హసనాపురం చిట్లూరు రైతు సేవ కేంద్రాల్లో బుధవారం జరిగిన పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ రబీ సీజన్లో వరీ వేరుశనగ సాగు చేసే రైతులు డిసెంబర్ 15 లోపు వరి పంటకు ఎకరానికి రూ126 వేరుశనగ పంటకు ఎకరానికిరూ 96 ప్రీమియం చెల్లిస్తే వరి పంట 42 వేలు వేరుశనగ పంటకు 32వేలు బీమా వర్తిస్తుందన్నారు.వరి వేరుశనగ సాగు చేసే రైతులు కొత్తరకం వంగడాలు సాగు చేయడంవల్ల తెగులను నివారించుకోవచున్నారు ఈ సమావేశంలో లక్కిరెడ్డిపల్లి వ్యవసాయ సహాయ సంచాలకులు జయరాణి మండల వ్యవసాయ అధికారి వై నాగమణి రైతు సేవా కేంద్రం సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యేను శాలువాలతో ముంచెత్తిన అభిమానులు

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధిగా మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులును రాష్ట్ర మాజీ ముఖ్య మంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నియమించిన శుభ సందర్భంగా బుధవారం ఉదయం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయంలో కొరముట్ల శ్రీనివాసుల అనుచరులు, పార్టీ కార్యకర్తలు, అబిమానులు,వైసిపి సీనియర్ నాయకులు వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి,ఎస్సీ సెల్ డైరెక్టర్ దామర్ల శిద్దయ్య,వైసిపి రాష్ట్ర సేవాదళ్ కార్యదర్శి నందాబాల,జిల్లా ఎస్సీ కో డైరెక్టర్ డివి రమణ, వార్డు మెంబర్ సింగమాల వినోద్ కన్నా,దమ్మ రఘు, గానుగపెంట సుధాకర్, కొరముట్ల ప్రసన్నకుమార్, తుమ్మల మత్తయ్య, తదితరులు కొరముట్ల శ్రీనివాసులును శాలువాలతో ముంచెత్తారు. నియోజకవర్గం నుంచి అబిమానులు పోటాపోటీగా పెద్ద ఎత్తున తరలి వచ్చి శాలువాకప్పి, పూలమాలవేసి అబినందనలు తెలిపారు. పార్టీ కార్యాలయం వద్ద పండుగ వాతావరణం ఏర్పడింది.పార్టీ నాయకుల్లో కొత్త ఉత్సాహం వచ్చింది.

గ్రంథాలయ వారోత్సవాల గోడ పత్రిక ఆవిష్కరణ

విశాలాంధ్ర-ఖాజీపేట:మండల కేంద్రం లోని గ్రంథాలయంలో 14 నుండి 20వ తేదీ వరకు వారం రోజులు పాటు జరిగే 57 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల కార్యక్రమాల గోడ ప్రతికను స్థానిక మండల విద్యాశాఖ అధికారిణి నాగ స్వర్ణలత చేతుల మీదుగా విడుదల చేశారు.ఈ సందర్భంగా ఖాజీపేట మండలంశాఖ గ్రంథాలయ అధికారి హరి కృష్ణ మాట్లాడుతూ 7 రోజుల పాటు నిర్వహించే ఈ వారోత్సవాలలో భాగంగా విద్యార్థులకు పుస్తక పఠనం, వ్యాసరచన, ఆటల పోటీలు నిర్వహించి ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు ప్రధానం చేస్తామన్నారు.ఈ పోటీలలో పాల్గొనదలచిన విద్యార్థులు వారి పేర్లను మండల శాఖా గ్రంథాలయం నందు నమోదు చేసుకోవాల్సిందిగా తెలిపారు.ఈ కార్యక్రమంలో బీడీసీ నిర్వాహకులు వాగ్దాడం శివ శంకర్, బాలికల పాఠశాల ఉపాధ్యాయులు ఉమాదేవి పాల్గొన్నారు.

క్యాన్సర్‌పై సర్వేకు ప్రజలు సహకరించండి

విశాలాంధ్ర - బద్వేలు : బద్వేల్ మండల పరిధి లోని తొట్టిగారి పల్లిలో గురువారం క్యాన్సర్ పై జరగనున్న ఇంటింటి సర్వేకు ప్రజలు వైద్య సిబ్బందికి సహకరించాలని తొట్టిగారి పల్లె వైద్య అధికారి వినయ్ కుమార్ తెలిపారు.పట్టణంలోని తొట్టిగారి పల్లె పీహెచ్‌సీలో బుధవారం ఎన్‌సీడీ 3.0 సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వినయ్‌కుమార్ మాట్లాడుతూ క్యాన్సర్‌ను అంతమొందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ఇందులో భాగంగా రొమ్ము క్యాన్సర్, నోటి, గర్భాశయ క్యాన్సర్లను ప్రథమ దశలోనే గుర్తించి వైద్యం అందించడం జరుగుతుందన్నారు. ఈ సర్వే వారానికి మూడు రోజులు దాదాపు 9 నెలల పాటు జరుగుతుందన్నారు. ఈ సర్వేకు ప్రజలు సహకరించి సంపూర్ణ ఆరోగ్యవంతులు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు విశ్వంత్‌లు పాల్గొన్నారు.

ఇల్లులేని నిరుపేదలకు రెండు సెంట్లు స్థలం కేటాయించాలి

అధికార కూటమి హామీలు నిలబెట్టుకోవాలని సిపిఐ డిమాండ్

విశాలాంధ్ర - బద్వేలు : సిపిఐ వ్యవసాయ కార్మిక సంఘం బి కే యం యు రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా ఇల్లు లేని నిరుపేదలకు పట్టణ ప్రాంతాలలో రెండు సెంట్లు ఇంటి స్థలాన్ని కేటాయించాలని ప్రభుత్వం హామీ ఇచ్చిన మేరకు ఇల్లు లేని నిరుపేదలకు రెండు సెంట్లు ఇంటి జాగా కేటాయించి తమ హామీని నిలబెట్టుకోవాలని అందుకు సంబంధిత ఇల్లు లేని నిరుపేదలను గుర్తించి ఈరోజు బద్వేల్ పట్టణంలో శీలవారిపల్లె వార్డు సచివాలయ పరిధిలో వారి ఇంటి వద్దకే వెళ్లి రోష కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు వి వీరశేఖర్ గారు స్వయంగా అప్లికేషన్ రాసి ఇవ్వడం జరిగిందిఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ...... ప్రభుత్వం ఇచ్చిన హామీని నెరవేర్చే అంతవరకు ఈ పోరాటం కొనసాగుతుందని ఇల్లు లేని నిరుపేదలకు రెండు సెంట్లు ఇంటి జాగా ఇచ్చేంతవరకు భారత కమ్యూనిస్టు పార్టీ వ్యవసాయ కార్మిక సంఘం ఈ రాష్ట్రంలో ఉద్యమాలను కొనసాగిస్తామని ఆయన తెలిపారు. ఇల్లు లేని నిరుపేదలకు రెండు సెంట్లు ఇంటి జాగాతో పార్టీ ఇళ్ల నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు కేటాయించాలని లేదు కాదు కూడదంటే మాత్రం పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపట్టడానికి లబ్ధిదారులు సిద్ధంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. జగనన్న ప్రభుత్వములో కేవలం తన అనుచరులకు పార్టీ కార్యకర్తలుగా కేటాయించారని నిజమైన లబ్ధిదారులు మరిచారని కాబట్టి ఈరోజు నిజమైన లబ్ధిదారులు బయటకు వస్తున్నారని ఆయన తెలియజేశారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకుని పేద ప్రజల కళ్ళల్లో ఆనందం నింపాలని లేకపోతే ప్రజల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి బాలు జిల్లా సమితి సభ్యులు పడిగా వెంకటరమణ. మహిళా సంఘం నాయకులు విజయమ్మ. దళిత పోరాట హక్కుల సంఘం నాయకులు మునిరత్నం.రవణ ఇల్లు లేని నిరుపేద లబ్ధిదారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

రసాయన ఎరువులను అధికంగా వాడకండి

విశాలాంధ్ర - చెన్నూరు : రసాయన ఎరువులను అధికంగా వాడకూడదని వ్యవసాయ సహాయకులు వై శంకర్ నాయక్ అన్నారు. బుధవారం మండలంలోని చిన్నమాచుపల్లి, నర్సారెడ్డి పల్లెలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. వ్యవసాయ సహాయకులు శంకర్ నాయక్ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ రైతులు భూసార పరీక్ష ఆధారిత ఎరువులు వాడుకోవాలని ముఖ్యంగా సూటి ఎరువులు అయన సింగిల్ సూపర్ ఫాస్ట్ ఎరువులను దుక్కిలో వేసుకోవాలని తెలియజేశారు యూరియా పొటాషి ఎరువులను మాత్రమే పై పార్టీగా వేయాలని పాస్ఫేట్ ఎరువులను పైపాటిగా వేయరాదని తెలియజేశారు. వరిలో కాండం తొలుచుపురుగు నివారణకు గుళికలను రెండు మూడు సార్లు వేస్తున్నారని అలా చేయడం వలన భూమిలో సమతుల్యం నశిస్తుందని కాబట్టి అవసరమైనప్పుడు ఒకసారి వేసుకుంటే సరిపోతుంది అని తెలియజేశారు వరిలో కంకినల్లి వంటివి గమనించి ప్రిఫెనోఫోస్ రెండు మిలి లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి అని తెలియజేశారు రబి సీజన్ పంట నమోదు ఈ పంట చేసుకోవాలని తెలియజేశారు. నానో యూరియా మరియు నానో డీఏపీ వాడుకొని రసాయన ఎరువుల వాడకం తగ్గించాలని చెప్పారు.రబి సీజన్ నుండి పంట నమోదు చేసుకొని ఇన్సూరెన్స్ ప్రీమియంను రైతులు చెల్లించుకోవలసినదిగా తెలియజేశారు. మినుము నువ్వులు మొదలగు పంటలకు డిసెంబర్ 15 లోపల, వరికి డిసెంబర్ 31 లోగా ఇన్సూరెన్స్ చెల్లించాలని తెలియజేశారు. మండలంలో పని చేస్తున్న గ్రామ వ్యవసాయ సహాయకులతో రివ్యూ మీటింగ్ నిర్వహించి వారికి సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కే శ్రీదేవి, వ్యవసాయ విస్తరణ అధికారిని ఇందిర, మరియు గ్రామ వ్యవసాయ సలహాయకులు రెడ్డి బాషా,సి.టి.కమలి, రెడ్డి నాగేశ్వరి,చరణ్ కుమార్ రెడ్డి, యు.సునీల్, మహమ్మద్ రఫీ,ప్రకృతి వ్యవసాయ వెంకటయ్య ,చిన్న నరసింహులు పాల్గొన్నారు.

అత్యున్నతమైన నిర్ణయాల అమలు ర్యాంకింగ్‌కు ప్రామాణికాలు

విశాలాంధ్ర-కడప వైవీయూ : ప్రణాళిక బద్ధంగా అత్యున్నతమైన నిర్ణయాలు తీసుకొని అమలు చేయగలిగితే ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్‌లో యోగి వేమన విశ్వవిద్యాలయం టాప్‌లో నిలుస్తుందని నేషనల్ ఇన్స్టిట్యూట్ ర్యాంకింగ్ ఫ్రేమ్‌వర్క్‌ని నిపుణులు స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యా మండలి ఏర్పాటు చేసిన నేషనల్ ఇన్స్టిట్యూట్ ర్యాంకింగ్ ఫ్రేమ్ వర్క్(ఎన్ఐఆర్ఎఫ్) నిపుణుల బృందం హైదరాబాద్ నగరంలోని యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్, ప్రొఫెసర్ బి. రాజశేఖర్, యూనివర్సిటీ ఆఫ్ కలకత్తా ప్రొఫెసర్ పీయూషకాంతి పాణిగ్రహి, పూణేలోని సావిత్రిబాయి పూణే విశ్వవిద్యాలయ ప్రొఫెసర్ సంజయ్ ధోలే బుధవారం యోగివేమన విశ్వవిద్యాలయాన్ని సందర్శించింది. ర్యాంకింగ్‌లను ఎలా మెరుగుపరచాలనే దానిపై యోగి వేమన విశ్వవిద్యాలయం అధికారులు, అధ్యాపకుల బృందానికి మార్గనిర్దేశం చేసేందుకు విశ్వవిద్యాలయ ప్రిన్సిపల్ ఆచార్య ఎస్ రఘునాథరెడ్డి, కుల సచివులు ఆచార్య పుత్త పద్మ, ఐక్యుఏసి సంచాలకులు డాక్టర్ సుబ్రహ్మణ్యం శర్మ, డీన్ ఆచార్య కె. గంగయ్య, ఆచార్యులు రామచంద్రారెడ్డి, చంద్ర ఓబుల రెడ్డితో కలిసి భేటీ అయ్యారు. వైవియు ఇంటర్నల్ క్వాలిటీ అస్యూరెన్స్ సెల్ (ఐ.క్యు.ఎ.సి) సంచాలకులు డాక్టర్ సుబ్రహ్మణ్యం శర్మ విశ్వవిద్యాలయ ప్రొఫైల్‌ను పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వెల్లడించారు. అనంతరం అధ్యాపకులతో సమావేశమై ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్లో యోగి వేమన విశ్వవిద్యాలయం అత్యుత్తమ ర్యాంకు సాధించేందుకు విలువైన సూచనలు చేశారు. బోధన అభ్యాసం, అందుకు అవసరమైన అధునాతనమైన వనరులు సంసిద్ధం చేసుకోవాలన్నారు. విద్యార్థుల ప్రవేశం, ప్లేస్‌మెంట్‌లు,ఇంటర్న్‌షిప్‌లు, ఫెలోషిప్‌లపై ఏకాగ్రత నిలపాలని సూచిం చారు. ఉత్తమ ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంక్ పొందడానికి ఉపాధి ఆధారిత, మల్టీడిసిప్లినరీ కోర్సులు ప్రారంభించాలని ద్వారా ఉత్తమ ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకు పొందడానికి సహకరిస్తుందన్నారు. అడ్మిషన్లు పెరగాలంటే విద్యార్థులకు ప్లేస్మెంట్స్ పెంచేలా నిర్ణయం తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రియాజున్నీసా, ఐ క్యు ఎ సి సభ్యులు విభాగాధిపతులు, సమన్వయకర్తలు, అధ్యాపకులు పాల్గొన్నారు.

డిఎస్సీ నోటిఫికేషన్ విడుదలలో జాప్యం తగదు:అర్.వి.పి.ఎస్.

విశాలాంధ్ర - జమ్మలమడుగు : డీఎస్సీ నోటిఫికేషన్ విడుదలలో రాష్ట్ర ప్రభుత్వం జాప్యం చేస్తుందని, ఇది ఎంత మాత్రం సరైనది కాదని అర్.వి.పి.ఎస్ రాష్ట్ర కార్యదర్శి కేసీ.పాములేటి అన్నారు. బుధవారం జమ్మలమడుగు లోని ప్రభుత్వ అధితి గృహంలో అర్.వి.పి.ఎస్ రాష్ట్ర కార్యదర్శి కేసీ పాములేటి మాట్లాడుతూ రాష్టంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే మెగా డిఎస్సి వదులుతాము అని చెప్పి వదలకుండా తక్కువ పోస్టులతో నోటిఫికేషన్ ఇవ్వటం జరిగింది అని అన్నారు.అది కూడా టెట్ అనంతరం డిఎస్సి వదలకుండా డిలే చేస్తు నిరుద్యోగులను మోసం చేయాలనీ చూస్తుంది అని తెలిపారు.గడిచిన నాలుగు నెలలు అవుతున్న నోటిఫికేషన్ పై క్లీరిటీ రాక పోవటంతో అభ్యర్థులు ఆందోళన చెందుతున్నారు. మళ్ళీ కృష్ణ,గుంటూరు జిల్లలో ఎన్నికల నోటిఫికేషన్ వస్తే ఇంకా ఆలస్యం అవుతుంది అని అన్నారు.కృష్ణ,గుంటూరు జిల్లాల ఎన్నికలు దృష్టిలో పెట్టుకొని డిఎస్సి నోటిఫికేషన్ త్వరగా రిలీజ్ చేయాలనీ రాయలసీమ విద్యార్థి పోరాట సమితి తరుపున కొరత ఉన్నాము అని లేనిపక్షంలో ఉద్యమనికి పిలును ఇస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో అర్.వి.పి.ఎస్ నాయకులు పాల్గొన్నారు.

ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే మాధవి రెడ్డికి అభినందనలు

టీడీపీ నేత మంచూరు సూర్యనారాయణ రెడ్డి

విశాలాంధ్ర -అట్లూరు: ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ప్రభుత్వ విప్‌గా నియమించినందుకు కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డికి ప్రత్యేక అభినందనలు, శుభాకాంక్షలు తెలియ జేస్తున్నట్లు బద్వేల్ నియోజకవర్గ టీడీపీ సీనియర్ నాయకులు ప్రముఖ రైల్వే కాంట్రాక్టర్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా బుధవారం మంచూరు విలేకరులతో మాట్లాడుతూ అసెంబ్లీ విప్‌గాఅవకాశం కల్పించిన సీఎం నారా చంద్రబాబు నాయుడుకి ప్రత్యేక ధన్యవాదాలు చెప్పారు. మహిళల్లో కడప ఎమ్మెల్యే ఓ ప్రత్యేకత అని ప్రజలకు కార్యకర్తలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలను ఎప్పటి కప్పుడు పరిష్కరించడానికి ప్రత్యేక చొరవ చూపేవారన్నారు. అలాగే మాధవరెడ్డికి త్వరలోనే మంత్రి పదవి రావాలని ఆ కోరిక తొందరలో నెరవేరుతుందని మంచూరు సూర్య నారాయణ రెడ్డి ఆకాంక్షించాంచారు.

వైభవంగా కలశోత్సవం..భక్తుల మధ్య శిల్ప మూర్తికి కిరాభిషేకం

విశాలాంధ్ర - బ్రహ్మంగారి మఠం : ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీమద్విరాట్ విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాములవారి షాడశోత్తర చతుశ్మత416,వ, జయంతి మహోత్సవం అంగ రంగ ముస్తాబవుతున్న ఆలయం ఘనంగా ప్రారంభమై 14, వరకు అంగరంగ వైభవంగా వేద పండితుల మధ్య నిర్వహించారు. స్వాములవారి షోడశోత్తర చతుశ్శత 416,వ, జయంతి మహెూత్సవాలు కార్యక్రమాలను భక్తులు మధ్య అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు. దేవస్థానం పరిధిలో ప్రతిరోజు సుప్రభాత సేవలు అభిషేకాలు కుంకుమార్చనలు గణపతి పూజ అఖండ స్థాపం అనేక కార్యక్రమాలతో పాటు సాంస్కృతి కార్యక్రమాలు రాత్రికి 6 గంటలకు, మృత్సం గ్రహంము, అంకురాచిన, స్వర తో భద్ర గణ మండపారాధన, సమస్త మండపారాధనలు ప్రధాన మూర్తి హెూమములు అగ్ని ప్రతిష్ట అవహన, దేవ దేవతల హెూమములు, అగ్ని ప్రతిష్ట యాగశాల బలిహరణ తీర్థప్రసాద్ వినియోగం, రాత్రికి హరి కథ కళాక్షేపంవుంటాయి. గోవిందమాంబ సమేత వీంబ్రహ్మేంద్ర స్వాముల వారు కళ్యాణ మహెూత్సవం నికి ప్రభుత్వ లాంచెనతో వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి, గోవింద మాంభ పట్టు వస్త్రాలు తలంబ్రాలను మహానంది ఆలయ ఈవో, శ్రీనివాసరెడ్డి, పట్టు వస్త్రాలనుఅందజేశారు బ్రహ్మంగారిమఠం ఆలయ పిట్ పర్సన్ శంకర్ బాలాజీ, పర్యవేక్షణలో దేవస్థానం కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దిగవంత మఠాధిపతులు కుమారులు, వెంకటాద్రి స్వామి భద్రయ్య స్వామి వీరభట్లమయ్య దత్తాత్రేయ దిగవంత మఠాధిపతులు రెండో భార్య మారుతి మహాలక్ష్మి కుమారులు గోవిందస్వామి వేద పండితులు, ఏఈఓ, మధు, మండల అధికారులు భక్తులు,ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

జలాచార జీవులు పోషకాల నిధులు

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : సి బైట్స్ ఫిషరీస్ ఇండస్ట్రీస్ మేనేజింగ్ డైరెక్టర్ శరత్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో చేపలలోని పోష కాల విలువలు వాటిని నిలువ చేసే విధానం వివిధ అంశాల మీద శిక్షణకు హాజరువుతున్నట్లు జంతుశాస్త విభాగధిపతి డా.రవి శేఖర్ తెలియ జేశారు. శిక్షణ నిర్వాహకుడు శరత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ చేపలు రొయ్యలలో పోషకాల విలువలు అధికంగా ఉంటాయని రోగ నిరోధక శక్తిని అధికంగా ఉంటాయన్నారు. డిబిటి స్టార్ కోఆరినేటర్ సావిత్రి మాట్లాడుతూ శిక్షణ కార్యక్రమాలతో విద్యార్థులు నైపుణ్యాలు పెంచుకోవచ్చున్నారు. ఈ కార్యక్రమంలోమహేష్, లోకేష్, వినోద్, పవన్ కుమార్, అఖిల్ ప్రమోద్ ప్రశాంత్, కొండయ్య, ఫాహద్, శ్రీకాంత్ శివ సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

అసిస్టెంట్ మేనేజర్ పక్షపాత వైఖరిపై చర్యలు : ఎంప్లాయిస్ యూనియన్ డిమాండ్

విశాలాంధ్ర -రాజంపేట: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటికీ పాత వాసనలు విడనాడకుండా కేవలం వైయస్సార్ ఎంప్లాయిస్ యూనియన్ కు మాత్రమే వత్తాసు పలుకుతూ మిగిలిన యూనియన్ల పట్ల పక్షపాత ధోరణితో వ్యవహరిస్తున్న ఆర్టీసీ డిపో అసిస్టెంట్ మేనేజర్ మాధవి లత పై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కార్యదర్శి బి.సి శేఖర్ డిమాండ్ చేశారు. అసిస్టెంట్ మేనేజర్ వైఖరిని ఖండిస్తూ బుధవారం డిపో గేట్ వద్ద ఆర్టీసీ కార్మికులతో కలిసి ఆయన నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బీ.సీ శేఖర్ మాట్లాడుతూ డిపోలో డ్రైవర్లు, కండక్టర్ల నూతన డ్యూటీ చార్ట్ నందు అవకతవకలకు పాల్పడుతున్నారని.. అన్ని అసోసియేషన్ ల ఉద్యోగులను సన్మానంగా చూడాల్సిన అసిస్టెంట్ మేనేజర్ వైయస్సార్ పార్టీ అనుబంధ సంఘమైన వైయస్సార్ ఎంప్లాయిస్ యూనియన్, ఎన్.ఎం.యు.ఏ సంఘాలకు నాయకురాలిగా వ్యవహరిస్తూ సంస్థ నిబంధనలకు విరుద్ధంగా ఉద్యోగులు, కార్మికుల పట్ల వేధింపులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. సాక్షాత్తు రాష్ట్ర రవాణాశాఖ మంత్రి సొంత జిల్లాలో పాత వాసనలతో వైసీపీతో అంటకాగుతూ పక్షపాత వైఖరి ప్రదర్శిస్తూ వైయస్సార్ యూనియన్‌కు రెడ్ కార్పెట్ వేసి పెంచి పోషిస్తున్న ఇలాంటి అధికారులపై ఉన్నతాధికారులు చర్యలు చేపట్టి సంస్థ అభివృద్ధికి దోహదపడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు వెంకటేష్, డిపో కార్యదర్శి మౌలా, సలహాదారులు చలపతి, గ్యారేజ్ కార్యదర్శి వెంకట సుబ్బయ్య, రాజు, రామచంద్ర, ఈశ్వరయ్య, సుధా, మోహన్, భద్రయ్య, చిన్నోడు, పరశురాం గౌడ్, రెడ్డి, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

మహా భక్తుడు అంబరీషుడు : వెంకటరమణ

విశాలాంధ్ర -రాజంపేట: నిరంతరం భగవంతుని సేవలో ఉండే భక్తుడు భగవంతుని మనస్సు చూరగొంటారని, అటువంటి వారిలో పరమ భాగవతోత్తముడు, మహా భక్తుడు అంబరీషుడు అని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ధర్మాచార్యులు గంగనపల్లి వెంకటరమణ పేర్కొన్నారు. మండలంలోని మందరం రాచపల్లి గ్రామంలో జరుగుతున్న కార్తీక మాస వారోత్సవాలలో భాగంగా బుధవారం ఆయన అంబరీషోపాఖ్యానం అనే అంశం పైన ధార్మికోపన్యాసం గావించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హరి భక్తుడైన అంబరీషుడు బంగారమును, మట్టి పెళ్ళనూ రెండింటినీ సమానంగా చూసి సర్వకర్మలను హరిపరం చేసి భూమిని పరిపాలించాడనిపేర్కొన్నారు. హిందూ ధర్మ ప్రచార పరిషత్ జిల్లా ప్రోగ్రాం అసిస్టెంట్ గోపి బాబు పర్యవేక్షణలో జరుగుతున్న ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త ఉమాపతి, సుజాత దంపతులు గ్రామ పెద్దలు ముప్పాళ్ళ శంకర్ రాజు, సంపతి కృష్ణయ్య, అర్చకులు, భక్తులు హాజరయ్యారు.

ఊపందుకున్న టిడిపి నమోదు సభ్యత్వ నమోదు

విశాలాంధ్ర-వేంపల్లి: వేంపల్లెలో టిడిపి సభ్యత్వ నమోదు ప్రక్రియ ఊపందుకుంది. బుధవారం ఆ పార్టీకి చెందిన నాయకులు సభ్యత్వ నమోదు కోసం అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి జయరామిరెడ్డి మాట్లాడుతూ టిడిపి సభ్యత్వ నమోదుకు అనూహ్య స్పందన లభిస్తోందన్నారు. ఇది వరకు రెండు లక్షల బీమా ఈ దఫా రూ.5లక్షల వరకు పెంచారన్నారు. అంతేకాకుండా ఇచ్చిన హామీలు వరుసగా నెరవేరుతుంటే సభ్యత్వ నమోదు పట్ల కార్యకర్తలు ఊత్సాహం చూపిస్తున్నారన్నారు. ఇటీవల కార్యకర్తలకు అందుబాటులో ఉండేలా నాలుగు రోడ్ల కూడలిలో కార్యాలయం కూడా ప్రారంభించామన్నారు. ఎన్నికల ముందు ఏడాదికి మూడు సిలెండర్లను ఉచితంగా అందజేస్తామని హామీనిచ్చారన్నారు. దీంతో మహిళలు కూడా విశేష సంఖ్యల చంద్రబాబు ప్రభుత్వం పట్ల హర్షం వ్యక్తంచేస్తున్నారన్నారు.

అంగన్వాడి పిల్లల పట్ల నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు - సిడిపిఓ

విశాలాంధ్ర- రైల్వేకోడూరు : స్త్రీ శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్టు పరిధిలోని అంగ న్వాడి కేంద్రాలకు వచ్చే చిన్నపిల్లల పట్ల నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తప్పవని సిడిపిఓ టిపి సౌభాగ్యమ్మ పేర్కొన్నారు. బుధవారం ప్రాజెక్టు పరిధిలోని ఓబుల వారిపల్లి, రైల్వేకోడూరు, పుల్లంపేట మండలాల్లోని అంగన్వాడీ కార్యకర్తలకు ఆయాలకు తహశీల్దార్ కార్యాలయం పైన సమావేశ హాలులో జరిగిన కార్యక్ర మంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలకు వచ్చే చిన్నపిల్లల ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. అసిస్టెంట్ సిడిపిఓ సరళదేవి, సూపర్వైజర్లు గుణవతి, అనసూయ, మణెమ్మ, సుబ్బలక్ష్మి,నిర్మల, జయలక్ష్మి, వెంకటరత్నమ్మ,నిర్మలదేవి, అంగన్‌వాడి కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.

రైతు సేవా కేంద్రాలను ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర-సిద్ధవటం : బొగ్గిడివారిపల్లి పెద్దపల్లి రైతు సేవా కేంద్రంలను బుధవారం ఉదయం వ్యవసాయ సహాయ సంచాలకులు నాగరాజు ఆకస్మికంగా తనిఖీ చేసి పలు రిజిస్టర్స్,రికార్డ్స్ పరిశీలించారు. రైతులు డ్రిప్ ఇరిగేషన్ కొరకు రిజిస్ట్రేషన్, పరికరాల సరఫరా వంటి అంశాలపై సమీక్ష నిర్వహించారు. రబీ సీజన్ ప్రారంభం అవుతుంది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి రమేష్ రెడ్డి రైతు సేవా కేంద్రం సహాయకులు సందీప్ సింహ యాదవ్. ప్రేమ్ సందీప్. రైతులు ఎల్లారెడ్డి సుబ్బారెడ్డి సీనయ్య వీర్నాల రామచంద్ర పాల్గొన్నారు.

మందులు లేక చనిపోతున్న పశువులు

పశువైద్యుల నిర్లక్ష్య సమాధానం - సిపిఐ

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : నియోజకవర్గం చిట్వేల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ పశు వైద్యశాలలో మందులు లేక అనేక మూగజీవాలు చనిపోతున్నా పశువైద్య అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి జ్యోతి చిన్నయ్య, రైతుసంఘం నియోజకవర్గ ఉపాధ్యక్షులు టి.ప్రసాద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. చిట్వేల్ మండలంలోని పశువులు చనిపోతున్నాయని పశువుల యజమానులు సిపిఐ నాయకుల దృష్టికి తీసుకురావడంతో బుధవారం సిపిఐ నాయకులు తక్షణం స్పందించి చిట్వేల్ పశువైద్యశాలకు వెళ్లి పశువైద్య అధికారిణి భువనేశ్వరి దృష్టికి తెచ్చారు. పశువులు చనిపోతుంటే డాక్టర్‌గా మీరు ఏమీ చేస్తున్నారని నిలదీశారు. వర్షాకాలంలో వచ్చిన మార్పులు కారణంగా పశువులకు వ్యాదులు సోకి చనిపోయి పశు యజమానులు అన్ని విధాలా నష్టపోతున్నారని డాక్టర్ దృష్టికి తెచ్చారు. మందులు లేవని జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుపోయారా లేదా అని నిలదీయడంతో మందులు లేవని సెప్టెంబర్ నెలలోనే జిల్లా పశువైద్య అధికారుల దృష్టికి తీసుకుపోయాం, ఇంతవరకు మందులు రాలేదని పశువైద్యాదికారిణి సమాధానం ఇచ్చారన్నారు. మందులు రాలేదని చెప్పడం కాదు, మందులు తెప్పించడానికి కృషి చేయాలని కోరారు. మందులు తెప్పించకుండా నిర్లక్ష్యం చేస్తే చనిపోయిన పశులను తీసుకునివచ్చి పరిహారం చెల్లించే వరకు చిట్వేల్ ప్రభుత్వ పశువైద్యశాల వద్ద ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అధికారులను హెచ్చరించారు. ఇప్పటికే చాలా పశువులు చనిపోయి పశుల యజమానులు తీవ్రంగా నష్టపోయారని పశువైద్య అధికారిణి భువనేశ్వరి దృష్టికి తెచ్చారు.

సోమిరెడ్డి పల్లెలో పొలం పిలుస్తుంది

విశాలాంధ్ర-బ్రహ్మంగారిమఠం : మండలం కేంద్ర పరిధిలో ఉన్న సోమిరెడ్డి పల్లె-1 రైతు సేవా కేంద్ర పరిధిలోని కందిమల్లయపల్లి గ్రామంలోని కొత్తూరులో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు. వారానికి రెండు రోజులు (మంగళ, బుధ వారాలలో)వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు శాస్త్రవేత్తలు, ప్రజాప్రతినిధులతో క్షేత్ర సందర్శన చేస్తామని మండల వ్యవసాయ అధికారి కొత్తపల్లి ప్రవీణ్ తెలిపారు. పంట సాగు చేసే రైతులు తమ వంతు భీమా పరిహారాన్ని బ్యాంక్‌లు, సీఎస్సీ సెంటర్లు, పోస్ట్ ఆఫీసుల ద్వారా డిసెంబర్ 15 తేదీ లోపల చెల్లించాలని ఈవో ఏలు సాయి కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా వరి పంటలను పరిశీలించి సలహాలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకుడు సాయికుమార్, పశు వైద్య సహాయకుడు రామసుబ్బారెడ్డి, ప్రజా ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

కలెక్టరును కలిసిన చైర్మన్ వరప్రసాద్

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల పర్యటనకు విచ్చేసిన కలెక్టరు చెరుకూరు శ్రీధర్‌ను మున్సిపల్ చైర్మన్ డాక్టర్ వరప్రసాద్‌తో పాటు పలువరు కౌన్సిలర్లు కలుసుకున్నారు. ఈ సందర్భంగా పట్టణ పరిధిలో నెలకొన్న సమస్యలను కలెక్టరు దృష్టికి తీసుకెళ్లారు. ప్రభుత్వం పాడాను రద్దు చేయడంతో మునిసిపాలిటీ లో వాటర్ గ్రిడ్ పనులు నిలిచిపోయిన విషయాన్ని ఆయనకు వివరించారు. అలాగే రోడ్లు ,కొన్ని ముఖ్యమైన అభివృద్ధి పనులు ఆగిపోయాయన్నారు.తక్షణమే స్పందించి వాటికి పరిష్కారం అందించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. సమస్యలను పరిశీలిస్తామని కలెక్టరు తెలిపినట్లు వారు ఈ సందర్భంగా వెల్లడించారు. కలెక్టరును కలిసిన వారిలో మునిసిపల్ వైస్ చైర్మన్ హఫీజ్, కౌన్సిలర్ లు పార్నపల్లి కిషోర్, ఖాదర్ భాష, రాజశేఖర్ రెడ్డిలు ఉన్నారు.

సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

డాక్టర్ యం. చంద్రశేఖర్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ :సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నగరపాలక సంస్థ మెడికల్ హెల్త్ ఆఫీసర్ చంద్రశేఖర్ తెలిపారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల వల్ల ఎక్కువమంది జ్వరము, దగ్గు, జలుబు, లక్షణాలతో బాధపడుతున్నారని తెలిపారు. విష జ్వరాలు గతంతో పోల్చుకుంటే ప్రస్తుతం తగ్గుముఖం పట్టాయని తెలిపారు. ముఖ్యంగా ప్రజలు పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకున్నట్లయితే ఇటువంటి వ్యాధుల నుండి దూరంగా ఉండవచ్చని తెలిపారు. చెత్త ఎక్కడంటే అక్కడ పడే వేయకుండా ఇంటి దగ్గరికి వస్తున్నా రిక్షా లేదా ఆటో వారికి అందజేయాలన్నారు. చెత్త ఎక్కడంటే అక్కడ పడేయడం వల్ల ఆ కుళ్ళిన చెత్త పై దోమలు వాలి మనం తింటున్న స్ట్రీట్ ఫుడ్ పై వాలడం వలన అటువంటి స్ట్రీట్ ఫుడ్ మనం తినడం వల్ల ఎక్కువమంది జబ్బులు బారిన పడుతున్నారని తెలిపారు. నగరంలో అవసరమున్న చోట గ్యాంగ్ వర్క్ ద్వారా పరిసర ప్రాంతాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచేందుకు ప్రయత్నం చేస్తున్నా ఉన్నారు. నగరంలోని స్లం ఏరియాలలో గ్యాంగ్ వర్క్ చేయిస్తున్నామన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి విష జ్వరాల బారిన పడకుండా ఆరోగ్యవంతమైన జీవితం జీవించాలని కోరారు.

ప్రతి ఒక్కరు దైవభక్తి కలిగి ఉండాలి

రాజంపేట టీడీపీ ఇంచార్జ్ సుగవాసి బాలసుబ్రమణ్యం

విశాలాంధ్ర-సుండుపల్లె: ప్రతి ఒక్కరూ దైవ భక్తి కలిగి ఉండాలని రాజంపేట టిడిపి ఇన్చార్జి సుగవాసి బాల సుబ్ర మణ్యం తెలిపారు. బుధవారం మండలంలోని మాచిరెడ్డిగారి పల్లి గ్రామపంచాయతీ కటారు ముడుకులో శ్రీ వరసిద్ధి వినాయక స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామస్తులు ఆహ్వానం మేరకు, దైవభక్తితో ఈ కార్యక్రమానికి హాజరైనట్లు తెలిపారు. నూతనంగా నిర్మించిన ఆలయంలో ప్రతి ఒక్కరూ మొదట పూజించే వినాయకుని విగ్రహం ఏర్పాటుకు రావడం సంతోషదాయకం అన్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ రాజమ్మ కూటమి నాయకులు గ్రామస్తులు ఆయనకు ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాజమ్మ, సానిపాయి సర్పంచ్ నీతి ఆంజనేయులు పాల్గొన్నారు.

నిమోనియా లేని బాల్యాన్ని ఆశిద్దాం

-జిల్లా వ్యాధి నిరోధక టీకాల నిర్వహణ అధికారి

విశాలాంధ్ర- పీలేరు : ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు సోకే, ప్రాణాంతక వ్యాధుల్లో నిమోనియా ఒకటని అవగాహనతో వ్యాధి నియంత్రణ సాధ్య మని, జిల్లా వ్యాధి నిరోధక టీకాల నిర్వహణ అధికారి డాక్టర్ ఉష్ఃశ్రీ అన్నారు. బుధవారం పీలేరులో నిర్వహించిన చిన్నపిల్లలు మరియు గర్భిణీ స్త్రీల వ్యాధినిరోధక టీకాల కార్యక్రమాన్ని డా: ఉష్ఃశ్రీ ఆకస్మిక తనిఖీ చేసి రికార్డులు రిపోర్టులు మరియు సెషన్ నిర్వహణ,సాధించిన లక్ష్యాలు ఆన్ లైన్ నమోదు పరిశీలించి,సిబ్బందికి తాజా సూచన సలహాలిచ్చారు.తర్వాత నిమోనియా లేని బాల్యం ఎలా సాధ్యమో నిమోనియా వ్యాధి లక్షణాలు, నివారణ మార్గాల గురించి గర్భిణీలకు, పాలిచ్చు తల్లులకు ఉష్ఃశ్రీ వివరించారు. కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ కొండయ్య, పర్యవేక్షకులు కుసుమ, ఏఎన్ఎం విజయ కుమారి ఆశా కార్యకర్తలు గర్భిణీలు పాల్గొన్నారు.

నమ్మిన ప్రజలను దగా చేసిన వైసిపి: టిఎన్ఎస్ఎఫ్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : వైసిపీ ఎమ్మెల్యేలు అసెంబ్లీకి వెళ్లకుండా ఓట్లు వేసిన 1.32 కోట్లమంది ప్రజల నమ్మకాన్ని వమ్ము చేశారని టిఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు బొజ్జ తిరుమలేష్ పేర్కొన్నారు. బుధవారం కడప నగరంలోని టీఎన్ఎస్ఎఫ్ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తిరుమలేష్ మాట్లాడుతూ ప్రజా ఓట్లతో ఎన్నికైన వైసిపి ఎమ్మెల్యేలు శాసనసభ సమావేశాలలో పాల్గొనకుండా, ప్రజల గొంతుక కానప్పుడు నీతి, నిజాయితీ గలవారైతే తమకు జీతాలు, గన్ మెన్లు, ఇతర సదుపాయాలు ఏవి వద్దని స్పీకర్ కు లేఖ రాసి వారి చిత్తశుద్ధి నిరూపించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు చేతన్ కుమార్ రెడ్డి, రెడ్డి భార్గవ్, అధికార ప్రతినిధి సిద్ధార్థ రాయల్, ఆర్గనైజింగ్ కార్యదర్శి ఫరీద్, హర్ష, ఆసిఫ్ తదితరులు పాల్గొన్నారు.

పెద్ద దర్గా ఉరుసు జరుగుతున్న ప్రాంతంలో

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచండి : కమిషనర్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరంలో పెద్ద దర్గా ఉరుసు సందర్భంగా పరిసర ప్రాంతాలు ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు బుధవారం కమిషనర్ మనోజ్ రెడ్డి ఉదయాన్నే విజిట్ లో భాగంగా, 16వ తేదీ నుండి జరగనున్న కడప నగర పెద్ద దర్గా ఉరుసు కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా, మాచుపల్లి బస్టాండ్, మాసాపేట, సర్కిల్, శివలింగం బీడీ ట్యాంకు, కళాక్షేత్రం, వైవిస్ట్రీట్ సర్కిల్ ప్రాంతాలను ఇంజినీరింగ్, టౌన్ ప్లానింగ్, సానిటేషన్ శాఖల అధికారులతో కలిసి తనిఖీ చేశారు. మాచుపల్లి బస్టాండ్ సమీపంలోని ఖాళీ స్థలాన్ని శుభ్రపరచి, ఆ ప్రదేశంలో ఫుడ్ కోర్టు ఏర్పాటు చేయాలనే ఆదేశాలు ఇస్తూ, రాయలసీమ ప్రాంతానికి ప్రత్యేకమైన రుచులను ప్రజలకు అందించేలా కౌంటర్లను ఏర్పాటు చేయాలని సూచించారు. ఉరుసు జరుగనున్న ప్రాంతం, ఆ ప్రాంతపు మార్గాలను కూడా పూర్తిగా శు భ్రపరిచేందుకు సానిటేషన్ శాఖ అధికారులను ఆదేశించారు. మహిళా పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న ఖాళీ స్థలాన్ని కూడా శు భ్రపరచి, చిరుధాన్యాలతో చేసినటువంటి తినుబండారాలను స్టాల్స్‌లో ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ చంద్రశేఖర్, అసిస్టెంట్ సిటీ ప్లానర్ మునిరత్నం, రెవెన్యూ ఆఫీసర్ కన్నయ్య, రెవెన్యూ ఆఫీసర్ విజయభాస్కర్ గౌడ్ , ఇంజనీరింగ్ సిబ్బంది మరియు టౌన్ ప్లానింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

డి- అడిక్షన్ 13 నెలలుగా అందని జీతాలు

బడ్జెట్ విడుదలై 20 రోజులైనా ఎదురు చూపులే

పరిపాలనా విభాగంలో ఇదేం తీరో

విశాలాంధ్ర-కడప : కడప ప్రభుత్వ వైద్యశాల రిమ్స్ లోని మత్తు పానీయాలు నివారణ కేంద్రం(డి అడిక్షన్ సెంటర్) లో పనిచేసే ఉద్యోగులకు 13 నెలుగా జీతాలు అందని దుస్థితి ఎదురైంది.ఎట్టకేలకు ప్రభుత్వం ఇందుకు సంబంధించిన బడ్జెట్ 20 రోజుల క్రితం విడుదల చేసినా వారికి ఇంకా ఎదురు చూడవలసిన పరిస్థితి తప్పక పోవడం "దేవుడు వరమిచ్చినా పూజారి కనికరించడు "అన్న చందంగా మారింది. డి- అడిక్షన్ ఉద్యోగులను 2019లో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ కార్యాలయం నియామకాలు చేపట్టింది. వారందరినీ డిస్ట్రిక్ట్ డీ -అడిక్షన్ ప్రోగ్రాం క్రింద తీసుకున్నారు.ఆ నియామకాల్లో జీజీహెచ్ రిమ్స్ లో మత్తు పానీయాలు నివారణ కేంద్రంలో ఇద్దరు స్టాఫ్ నర్సులు, ఇద్దరు అటెండర్స్ కం వార్డ్ బాయ్స్ విధుల్లో చేరారు .విధుల్లో చేరినప్పటి నుంచి క్రమం తప్పకుండా విధులు నిర్వహిస్తున్నారు. ఆ సమయంలో కరోనా విపత్తు సంభవించినప్పుడు కూడా ఎంతో ధైర్యంగా విధులు నిర్వహించారు. ఒక్కొక్క స్టాఫ్ నర్స్ కు 15000 వేల రూపాయలు చొప్పున ఈ 13 నెల కాలానికి 1,95,000 రావాల్సి ఉంది.అటెండర్ కం వార్డ్ బాయ్‌కి 13వేల రూపాయలు చొప్పున ఒక్కొక్కరికి 169,000 రూపాయలు జీతాలుగా ఇవ్వాల్సి ఉంది.వీరందరూ ఇంతకాలం వేతనాలు రాక లబోదిబోమంటూ జిజిహెచ్ పరిపాలన విభాగం అధికారి చుట్టూ చాలాసార్లు తిరిగి అడగ్గా మాకు సంబంధం లేదు. ప్రభుత్వం మీకు ఎటువంటి బడ్జెట్ వదల్లేదు అన్నారు. వారందరూ పట్టు విడవని విక్రమార్కుల్లా అనేక మార్లు కలెక్టరేట్లోని స్పందనలో అర్జీలు ఇచ్చారు.అయినా ఎటువంటి ఫలితం లేకుండా పోయింది. ఈ మధ్యకాలంలో జిల్లా పర్యటనలో భాగంగా రిమ్స్‌కు వచ్చిన హెల్త్ మినిస్టర్ ను వారందరూ కలిసి వినతి పత్రం కూడా ఇచ్చారు. హెల్త్ మినిస్టర్ మీకు న్యాయం చేసేలా చూస్తానని తెలిపారు. ఈ ప్రయత్నాల నేపథ్యంలో వారికి బడ్జెట్ వచ్చి 20 రోజులు అవుతుంది. ప్రభుత్వం బడ్జెట్ వదిలినా వారికి జీతాలు పెట్టడానికి ఎందుకు ఆలోచిస్తున్నారో అర్థం కావడం లేదనిఆ ఉద్యోగులుఆ వేదన వ్యక్తం చేశారు. మాకు దాదాపు 13 నెలల నుంచి జీతాలు రాక మా కుటుంబాన్ని పోషించుకోలేక మేము చాలా ఇబ్బందులు పడుతూ వచ్చామని పేర్కొన్నారు. బడ్జెట్ వచ్చినా జీతాలు ఎందుకు ఇవ్వడం లేదో తెలియడం లేదని,ఇప్పటికైనా అక్కడి పరిస్థితి ఏమిటో పరిశీలించి మాకు వెంటనే జీతాలు చెల్లించాలని కోరుతున్నారు. పరిపాలన విభాగంలో పనిచేసే అధికారి మా యొక్క వేతనాలు చూసే ఉద్యోగిపై ఏటువంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి. వీటిపై జిజిహెచ్ రిమ్స్ సూపరింటెండెంట్ డాక్టర్ జి.వి.రమాదేవిని కలిసి వివరణ కోరగా వారు పరిపాలన విభాగం అధికారిని శ్రీనివాసరావును పిలిపించి అడగ్గా రెండు నుంచి మూడు రోజుల్లో వారికి వేతనాలు పడతాయని తెలిపారు.

గ్రంధాలయ వారోత్సవాలు ప్రారంభం

విశాలాంధ్ర- పీలేరు : పీలేరు శాఖా గ్రంథాలయం లో ఘనంగా 57 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం అయ్యాయని పీలేరు గ్రంథాలయాధికారి అమరనాథ్ తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పీలేరు శాఖగ్రంథాలయం నందు 57 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నవంబరు 14 నుండి 20 వరకు ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమాలలో భాగంగా14 వతేది. గ్రంథాలయ వారోత్సవాల ప్రారంభ వేడుకలు,బాలల దినోత్సవం.15 వతేది. పుస్తక ప్రదర్శన ఏర్పాటు.16 గ్రంథాలయ ఉద్యమంలో పాల్గొన్న ప్రముఖులు లను స్మరించుట.17 వతేది కవి సమ్మేళనాలు, రచయితల సందేశాలు.18 వతేది. విద్యార్థుల కు పలు రకాల పోటీలు నిర్వహించడం 19.వతేది మహిళలకు వివిధ కార్యక్రమాలలో పోటీలు నిర్వహించుట.20 వతేది విద్యార్థులకు డిజిటల్ గ్రంథాలయాలపై అవగాహన వారోత్సవాలు ముగింపు వేడుకలు. జరుగును. గతం లో తీసున్న పుస్తకాలు (చాలాకాలం నుండి) తిరిగి ఇవ్వని వారు వారోత్సవాల సమయం లో తిరిగి ఇచ్చిన వాటికి ఎలాంటి ఆలస్య రుసుము వసూలు చేయరని గ్రంథాలయాధికారి అమరనాథ్ తెలిపారు.

మత్తు పధార్ధలకు యువత దూరంగా ఉండాలి

న్యాయమూర్తి బాబా ఫక్రుద్దీన్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని గంజాయి, ఇతర మత్తు పదార్థాలకు అలవాటుపడిన వారిని విముక్తి కల్పించేందుకు ప్రత్యేక కేంద్రాన్ని ఏర్పాటు చేసి నిర్వహించడం అభినందనీయమని న్యాయమూర్తి బాబా ఫక్రుద్దీన్, వికలాంగులు వయోవృద్ధుల సంక్షేమశాఖ అధికారి కృష్ణకిశోర్‌లు తెలిపారు.కడప నగరంలో మార్పు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మత్తు పదార్థాల వ్యసన నిర్మూలన కేంద్రాన్ని వారు ప్రారంభించి మీడియాతో మాట్లాడారు. ఇటీవల కాలంలో మత్తు పదార్థాలకు అనేక మంది అలవాటుపడి తమ భవిష్యత్తుతోపాటు కుటుంబాన్ని అంధకారంలో నెట్టుతున్నారన్నారు. అటువంటి వారిని వ్యసనాల నుంచి బయట పడేందుకు వైద్య బృందం, సరైన కౌన్సెలింగ్ ఇచ్చే వారితో ఈ కేంద్రం తోడ్పడుతుందని వివరించారు. ఈ కేంద్రంలో కడప నగరంతోపాటు జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కేంద్రం సెక్రటరీ డా. షేక్ ఇంతియాజ్ అహ్మద్, డా. షేక్ ఫరిద్, డా. షేక్ సలీమ్, కేంద్రం నిర్వాహకులు, వైద్యులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

పన్నులు చెల్లించి అభివృద్ధికి సహకరించాలి:కమీషనర్

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: మున్సిపాల్టీకి చెల్లించాల్సిన ఇంటి పన్ను మరియు నీటి పన్నులను చెల్లించి మున్సిపాల్టీ అభివృద్ధికి ప్రజలు సహకరించాలని కమీషనర్ మల్లికార్జున పేర్కొన్నారు. బుధవారం విలేకరుల సమావేశంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ మున్సిపాల్టీ పరిధిలో నీటి పన్ను దాదాపు రూ.5కోట్లు బకాయిలు ఉందన్నారు. అలాగే ఇంటి పన్నులు దాదాపు రూ.21కోట్లు పన్నులు రావాల్సి ఉందన్నారు. ప్రజలు కూడ పన్నులు సకాలంలో చెల్లించి సహకరించాలని కోరారు.

గ్రంథాలయవారోత్సవాల గోడపత్రికల ఆవిష్కరణ

విశాలాంధ్ర- పీలేరు : స్థానిక గ్రంథాలయ అధికారి అమరనాథ్ ఆధ్వర్యంలో 57వ జాతీయ గ్రంథాలయం వారోత్సవాల గోడపత్రికల మండల విద్యాశాఖధికారి లోకేశ్వరరెడ్డి ఎంపీపీ స్కూల్ హెడ్మాస్టర్ రాచపల్లి సురేంద్రనాథరెడ్డి చేతులమీదుగా గోడ పత్రికల ఆవిష్కరించారు.

అనుమానాస్పదంగా వ్యక్తి మృతి

విశాలాంధ్ర-రామసముద్రం: రామసముద్రం మండలం మాలేనత్తం పంచాయతీ కుప్పనపల్లి గ్రామ పొలిమేరలలో అనుమానాస్పద స్థితిలో ఓ వ్యక్తి మృతదేహాన్ని స్థానికులు గుర్తించారు. పోలీసులకు సమాచారం అందడంతో సహనా స్థలం చేరుకున్నారు. మృతి చెందిన వ్యక్తి పుంగనూరు టౌన్ భగత్ సింగ్ కాలనీకి చెందిన దాసప్ప గారి కృష్ణప్ప (60) గా గుర్తించారు. కృష్ణప్ప మృతికి గల కారణాలు పోలీసులు విచారణలో తెలియాల్సి వుంది.

కర్ణాటక మద్యం కలిగి ఉన్న మహిళ అరెస్ట్

విశాలాంధ్ర-మదనపల్లె: కర్ణాటక మద్యం కలిగి ఉన్న మహిళను బుధవారం అరెస్టు చేసినట్లు మదనపల్లె ఎక్సైజ్ ఎస్సై జబీవుల్ల తెలిపారు. నిందితురాలు అరెస్టుకు సంబంధించి ఎస్సై తెలిపిన వివరాల మేరకు మదనపల్లె ఎక్సైజ్ సీఐ భీమ్లింగం ఆదేశాలతో మండలంలోని సిటిఎం రోడ్డు, ఆరోగ్యవరంలో చింతచెట్టు కింద రూ. 4,350 విలువచేసే 90 ఎం.ఎల్ సిల్వర్ కప్ టెట్రా ప్యాకెట్లు 108 స్థానిక మహిళ రెబాక్(49) బ్యాగులో ఉండడం గుర్తించి ఆమె వద్ద సోదాలు జరపగా కర్ణాటక మద్యం ఉన్నట్లు గుర్తించడం జరిగిందన్నారు. వెంటనే ఆమెను మదనపల్లి ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ కు తీసుకువచ్చి విచారణ అనంతరం కేసు నమోదు చేసి అరెస్టు చేశామని ఎస్ఐ తెలిపారు. ఈ దాడుల్లో సిబ్బంది అలీ, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

హాస్టల్ కాంపౌండ్ వాల్‌ను కూల్చిన వారిపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరు పట్టణంలోని నడింపల్లిలోని సాంఘీక సంక్షేమ శాఖ ఎస్సీ ప్రభుత్వ హాస్టల్స్‌గా ఉన్న ఆనంద నిలయానికి సంబంధించిన అతి పెద్ద గోడ అయిన కాంపౌండ్ వాల్‌ను ఇష్టానుసారంగా కొంత మంది వ్యక్తులు మరియు ప్రభుత్వ, మున్సిపల్ పాఠశాల అక్కడి ఉపాధ్యాయులు కలిసి ఒక జేసీబీతో దాదాపు 70అడుగుల దూరం వరకు గోడను కూల్చడం జరిగిందని ఆ గోడను కూల్చిన వారిపై చర్యలు తీసుకోవాలని విధ్యార్థి యువజన ప్రజా సంఘాల నాయకులు ఓబులేసు కత్తి, ములపాకు ప్రతాప్‌రెడ్డి, చెన్నమ్మ మాదిగలు పేర్కొన్నారు. అక్కడే స్థానిక మాజీ కౌన్సిలర్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు ఈ పనిచేయడం ద్వారా అక్కడ ఎస్సీ విధ్యార్థుల బాత్రూంలు కూల్చడం ద్వారా వారు అసౌకర్యాలకు గురి అయ్యే ప్రమాదం ఉందని, తక్షణమే కాంపౌండ్ వాల్‌ను ఏర్పాటుచేసి విధ్యార్థులకు రక్షణ కల్పించాలని అన్నారు. దీనిపై అధికారులు స్పందించి వెంటనే విధ్యార్థులకు రక్షణ గోడ కల్పించాలన్నారు. ఈ విశయంలో ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డికి విధ్యార్థి యువజన సంఘాలుగా వివరిస్తామని అలాగే సాంఘీక సంక్షేమ శాఖ రాష్ట్ర మంత్రివర్యులు డోలా బాల వీరాంజనేయులు స్వామి గారి దృష్టికి కూడ తీసుకువెళ్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జేస్తాది భాస్కర్, బయన్న, సంపత్, ఏసుదాసులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం స్థలాలు కేటాయించాలి

సీపీఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర

విశాలాంధ్ర-కొండాపురం: ఎన్డీఏ కూటమి ప్రభుత్వం 2024 ఎన్నికల్లో భాగంగా పేదలకు గ్రామాల్లో 3సెంట్లు, పట్టణాలలో 2సెంట్లు ఇస్తామని మాట ఇవ్వడం జరిగిందని మాట ప్రకారం స్థలాలు కేటాయించి ఇంటి నిర్మాణం కొరకు రూ.5లక్షలు మంజూరు చేయాలని కోరుతూ ఈనెల 18వ తేదిన గ్రామ సచివాలయాల వద్ద వ్యక్తిగత అర్జీల సమర్పన ఆందోళన కార్యక్రమాలను జయప్రదం చేయాలని సంబంధిత కరపత్రాలను బుధవారం స్థానిక కార్యాలయం నందు సీపీఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర విడుదల చేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో పేదలకు గ్రామంలో ఒకటిన్నర సెంటు, పట్టణంలో ఒక సెంటు చొప్పున ఇళ్ల స్థలాలు కేటాయించడం జరిగింది. అది కూడ పట్టణాలకు దూరంగా నివాస యోగ్యం కాని ప్రాంతంలో కేటాయించడం జరిగిందని అన్నారు. అందులో భాగంగా చాలా మంది పేదలకు పట్టాలు ఇచ్చినప్పటికి స్థలాలు చూపలేదు. ప్రభుత్వం ఇచ్చే సెంటు స్థలం పేదల నివాసానికి ఏ మాత్రం సరిపోదని సీపీఐ ఆంధ్రప్రదేష్ వ్యవసాయ కార్మిక సంఘంలు పలు మార్లు గత ప్రభుత్వం పెద్దలకు చెప్పినప్పటికి మొండిగా ముందుకు వెళ్లింది. 32లక్షల మందికి ఇళ్ల పట్టాలు ఇచ్చామని కాకి లెక్కలతో గొప్పలకు పోయారని ఆ స్థలాల పట్ల పేదలు సముఖత చూపలేదు. పైగా అప్పట్లో ఇంటి నిర్మాణానికి ఆర్థిక సాయం కేవలం లక్ష 80వేలు మాత్రమే ప్రకటించారు. ఆ సహాయంతో పునాదులు కూడ పూర్తి చేయలేమని ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకువెళ్లినప్పటికి ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో ఇళ్ల స్థలాలు నిరూపయోగంగా మారాయి. ప్రస్తుతం సిమెంట్, ఇసుక, ఇనుము కంకర ధరలు పెరిగినందు వల్ల 5లక్షల ఇంటి నిర్మాణంతో పాటు సిమెంట్, ఇసుక, ఇనుము ఉచితంగా ఇవ్వాలని పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో కేటాయించిన స్థలాలకు అదనంగా స్థలం కేటాయించి కాలనీలలో మౌళిక వసతులు కల్పించాలని కోరుతూ 18వ తేదిన రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గ్రామ, వార్డు సచివాలయాల వద్ద పేదలతో వ్యక్తిగత అర్జీలు అందచేయడం ఆందోళన కార్యక్రమాలను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎంవీ సుబ్బారెడ్డి, అధ్యక్షుడు పి.భాస్కర్, వర్కింగ్ ప్రెసిడెంట్ మనోహర్ రెడ్డి, సీపీఐ మండల కార్యదర్శి మనోహర్ బాబు, ఏఐటీయూసీ మండల ప్రధాన కార్యదర్శి వెంకట రమణ, నియోజకవర్గ సహాయ కార్యదర్శి బహదూర్ షా వలి, అధ్యక్షులు సుబ్బారావు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

విద్య ద్వారానే చట్టాలపై అవగాహన

విశాలాంధ్ర- మదనపల్లె : విద్య ద్వారానే చట్టాలపై అవగాహన లభిస్తుందని మదనపల్లె డి.ఎస్.పి కొండయ్య నాయుడు, బిటి కాలేజ్ ప్రిన్సిపాల్ కృష్ణవేణి లు తెలిపారు. బుధవారం స్థానిక బిటి కళాశాల మైదానంలో తిరుపతి సిఐడి కార్యాలయం వారి ఆధ్వర్యంలో దళిత వర్గాల సాధికారిక, వారిపై జరుగుతున్న అఘాయిత్యాల నివారణకై చైతన్య సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మదనపల్లె డీఎస్పీ, బీటీ కాలేజ్ ప్రిన్సిపాల్ తో పాటు ఎస్సీ కార్పొరేషన్ అధికారి జయప్రకాష్, ఎస్సీ ఎస్టీ సెల్ సీఐ ప్రభాకర్ రెడ్డి, ఏపీపీ వీరాంజనేయులు, తాసిల్దార్ ఖాజాబీ, డిటి కుమారి, మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు యమలా సుదర్శన్, బహుజన సేన రాష్ట్ర అధ్యక్షుడు శ్రీచందు, కౌన్సిలర్ ప్రసాద్ లు పాల్గొన్నారు ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ సమాజంలో ఎస్సీ, ఎస్టీల హక్కుల సాధన కేవలం విద్య అభ్యసించడం ద్వారానే సాధ్యమవుతుందని ప్రస్తావించారు. భారత రాజ్యాంగం, ఎస్సీ ఎస్టీ చట్టాలపై సమగ్ర అవగాహన కలిగి ఉండాలని వివరించారు. జస్టిస్ పొన్నయ్య కమిషన్ ఎస్సీ, ఎస్టీ కేసుల పై ప్రభుత్వానికి నివేదించిన మార్గదర్శకాలను వివరించారు. విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకొని మంచి స్థానాల్లో కొలువుతీరి ఎస్సీ, ఎస్టీల అభ్యున్నతికి కృషి చేయాలని మాల మహానాడు నాయకులు పిలుపునిచ్చారు. ఎస్సీ ఎస్టీల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వ అధికారులు సత్వరమే స్పందించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

రాష్ట్ర వ్యాప్తంగా

నిర్భంద వివాహాలను నమోదు చేయాలి

విశాలాంధ్ర-మదనపల్లె : గ్రామస్థాయి మరియు రాష్ట్ర వ్యాప్తంగా నిర్భంద వివాహల నమోదు అమలు చేయాలని పోర్డ్ సంస్థ డైరెక్టర్ లలితమ్మ డిమాండ్ చేశారు. బుధవారం పోర్డ్ కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ నేటి నుండి ఈ నెల 20 వరకు వివాహాలు నమోదు కోసం పోస్ట్ కార్డు ఉద్యమం తలపెట్టినట్లు ప్రకటించారు. విద్య, వైద్యంలో పిల్లలకు బడ్జెట్ నందు కేటాయింపులు పెంచాలన్నారు.నేటి సమాజంలో బాల కార్మికులు అధికం కావడంతోపాటు బాల్య వివాహలు అవరోధంగా మారయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయాలపై పిల్లలకు అవగాహన కల్పించడంలో భాగంగా అవగాహన ర్యాలీలు, చిత్రలేఖనం పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అలాగే జూనియర్ బాలికల కళాశాలలు, హైస్కూల్ విద్యార్థినులచే వ్రాసిన పోస్ట్ కార్డులను డిప్యూటీ సియంకు పంపనున్నట్లు తెలిపారు. ప్రతి విద్యార్థికి విద్య, వైద్యం అందుబాటులోకి వచ్చేలా స్థానిక పి.హెచ్.సిలో గైనకాలజీ, హాస్టల్స్ నందు మౌలిక వసతులు మెరుగు పరచాలన్నారు. ప్రతి నియోజకవర్గంలోని మండలాల్లో బాలికలు విద్యను కొనసాగించేలా జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాలలు ఏర్పాటు చేయాలనీ కోరారు. అంతేకాకుండ బాలికలపై జరుగుతున్న దాడులను అధిగమించడానికి గాను ప్రతి గ్రామంలో గ్రామ బాలల పరిరక్షణ కమిటీలను ప్రభుత్వం ఏర్పాటు చేయాలనీ, పోలీస్ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ అంశాలన్నింటిని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం కోసం త్వరలోనే రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ను కలసి గణాంకాలతో కూడిన వినతిపత్రం అందజేయనున్నట్లు ఆమె స్పష్టం చేశారు.

వెలుగు సంస్థలో దివ్యాంగురాలికి వివాహం

విశాలాంధ్ర- మదనపల్లె : వెలుగు ప్రత్యేక పాఠశాలలో ఆశ్రయం పొందుతున్న దివ్యాంగురాలికి సెక్రటరీ ఉదయ్ మోహన్ రెడ్డి తండ్రి స్థానంలో ఉండి వివాహం జరిపించారు. వివరాల్లోకి వెళితే.. జువైనల్ జస్టీస్ యాక్ట్, తిరుపతి చైల్డ్ వెల్ఫేర్ కమిటీ వారి ద్వారా గవర్నమెంట్ స్పెషల్ కమ్ చిల్డ్రన్ హెూమ్ మరియు అబ్సర్వేషన్ హెూమ్ ఫర్ గర్ల్స్ అప్పటి సూపరింటెండెంట్ బి.నంద గోపాల్ వారి ఆదేశాల మేరకు చిల్డ్రన్ హెూమ్ సిబ్బంది 2018, సెప్టెంబర్ లో 15 ఏళ్ల బధిరురాలు మరియమ్మాళ్ ను మదనపల్లె, అమ్మచెరువు మిట్టనందు వెలుగు సంస్థ లో చేర్చారు. వెలుగు సంస్థ లో పెరిగిన మరియమ్మాళ్ స్పీచ్ థెరపీ ద్వారా కొంచెం మాట్లాడటం నేర్చుకుంది. మూడేళ్ల కాలం లో ఒకేషనల్ ట్రైనింగ్ ద్వారా అగరబత్తి , టైలరింగ్, హ్యాండ్ వర్క్, వైర్ బాగ్స్ అల్లడం మొదలగు వాటిల్లో నైపుణ్యాన్ని సంపాదించుకుంది. వంట పనులు చేయడం నేర్చుకొంది. సంస్థ లో దివ్యాంగులకు,వృద్దులకు తనవంతు సేవలను అందించేది. పెళ్లీడు వచ్చిన మరియమ్మాళ్ కు నా అనేవారు ఎవరూ లేకపోవడం తో సెక్రటరీ ఉదయ్ మోహన్ రెడ్డి తండ్రి స్థానం లో ఉండి, వేంపల్లి గ్రామం, బండకాడపల్లి వాస్తవ్యులు గుడ్డూరు వెంకట రమణ, రాణెమ్మ దంపతుల కుమారుడు లక్ష్మి ప్రసాద్ తో వివాహం నిశ్చయించినారు. మరియమ్మాళ్ పేరును లక్ష్మి ప్రసన్న గా మార్చి.. యువతీ, యువకుల ఇష్టం మేరకు, పెద్దల నిర్ణయం ప్రకారం బుధవారం రాత్రి అమ్మచెరువు మిట్టలోని అరివేణి కళాక్షేత్రం నందు రిసెప్షన్ చేశారు. గురువారం ఉదయం 3 గంటలకు మూహూర్తం నిర్ణయించారు. వెలుగు సంస్థలో ఆశ్రయం పొందిన యువతికి వెలుగు సంస్థ యాజమాన్యమే వివాహం చేస్తుండడంతో అక్కడ పెళ్లి సందడి నెలకొంది.

మున్సిపల్ స్థలాలు ఆక్రమిస్తే చర్యలు :కమిషనర్

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: మున్సిపల్ స్థలాలను ఆక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని మున్సిపల్ కమీషనర్ మల్లికార్జున హెచ్చరించారు. మున్సిపల్ కమీషనర్ ఛాంబర్‌లో బుధవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో కమీషనర్ మల్లికార్జున మాట్లాడుతూ మున్సిపల్ స్థలాలను ఎవరయిన ఆక్రమించుకున్న ఎడల చట్ట ప్రకారం చర్యలు తీసుకుం టామని అన్నారు. మున్సిపల్ స్థలాలను ఎవరు ఆక్రమించుకున్న వారిపై కఠినంగా వ్యవహరిస్తాం అన్నారు. ఈ సమావేశంలో ఏసీపీ నాగరాజు, టీపీఏ చంద్రశేఖర్‌లు పాల్గొన్నారు.

సీపీఐ సీనియర్ నేత ఎం.ఎస్ రాయుడు ఆశయ సాదన కోసం కృషి

సంస్మరణ సభలో పలువురు వక్తల ఉద్ఘాటన

విశాలాంధ్ర -రాజంపేట: సీపీఐ సీనియర్ నాయకులు, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు యం.ఎస్ రాయుడు మృతి రాజంపేటలో కార్మిక, ప్రజా ఉద్యమాలకు తీరని లోటని సంస్మరణ సభలో పలువురు వక్తలు కొనియాడారు. బుధవారం రాజంపేట బై పాస్ రోడ్డు కళాంజలి కళ్యాణ మంటపంలో సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఎం శివ రామకృష్ణదేవరా అధ్యక్షతన యం.ఎస్ రాయుడు సంస్మరణ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి పిఎల్ నరసింహులు మాట్లాడుతూ యం.ఎస్ రాయుడు 1964లో ఒక సామాన్యమైన కుటుంబంలో జన్మించిన ఆయన చిన్న తనం నుంటే ట్రాన్స్ పోర్ట్ రంగంలో లారీ క్లీనర్ గా తన జీవితాన్ని ప్రారంభించి తను పనిచేస్తున్న ట్రాన్స్ పోర్ట్ రంగంలో పనిచేస్తున్న కార్మికులను సమీకరణ చేసి వారి సమస్యలపై పోరాటాలు ప్రారంబిం చారని తెలిపారు. రాజంపేట ప్రాంతంలో లారీ డ్రైవర్స్, వర్కర్స్ యూనియన్,ఆటో వర్కర్స్ యూనియన్ లు ఏర్పాటు చేసి రాజంపేట లో ఉన్నటువంటి కమ్యూనిస్టు నాయకులు ఎంసీ ఆంజనేయులు, కమ్ము సాహెబ్ వారి పరిచయంతో సిపిఐ లో చేరి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పైన కార్మిక, ప్రజా సమస్యలపై అనేక ప్రజా, కార్మిక పోరాటాలకు నాయకత్వం వహించారని తెలిపారు. ఉమ్మడి కడప జిల్లాలో, జిల్లాల విభజన తరువాత అన్నమయ్య జిల్లాలో సిపిఐ జిల్లా సమితి సభ్యులుగా ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడుగా కొనసాగుతూ హఠాత్తుగా మరణిం చడం చాలా బాధాకరం అన్నారు. 1993 సంవత్సరంలో అత్యంత పెద్ద ప్రమాదం జరిగి 14 ఆపరేషన్లు జరిగినా ఆరోగ్యం బాగులే నప్పుడు కూడా పార్టీ, కార్మి కోద్యమాలల్లో చురుగ్గా పాల్గొనేవారని తెలిపారు. ఎన్ని కష్టాలు ఎదురైన ఎర్రజెం డాను వదలకుండా తన తుది శ్వాస వరకు ఎర్రజెండాను వదలకుండా బతకడం చాలా గొప్పతనం అని అసలు కమ్యూనిస్టుగా మరణించేం తవరకు ఉండడం చాలా కష్టమైనప్పటికీ ఎమ్మెస్ రాయుడు బతికి చూపించారని వారు కొని యాడారు. అన్ని వర్గాల ప్రజల కోసం తన ఆరోగ్యం సహకరించకపోయినా వారి కష్టాలు తీర్చడంలో ముందుండేవారని జిల్లా రాష్ట్ర జాతీయ పిలుపులు ఏ కార్యక్రమమైనా విజయవంతంగా ఈ ప్రాంతాలలో చేసే వారని ఉన్నారు. ఈ సమావేశంలో రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథరెడ్డి, సిపిఎం జిల్లా నాయకులు చిట్వేలి రవికుమార్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లెల శ్రీవాణి, తెలుగుదేశం రాష్ట్ర నాయకులు కుమార్, రిటైర్డ్ తాసిల్దార్ రమణ, జనసేన నాయకులు నాసిర్ ఖాన్, కాకతీయ విద్యా సంస్థల అధినేత పోలా రమణారెడ్డి, వైసీపీ పట్టణ అధ్యక్షులు కృష్ణారావు, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పి మహేష్, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ, సిపిఐ పట్టణ కార్యదర్శి ఈ సికిందర్, జడ్పిటిసి సభ్యులు పెంచలయ్య , మైనార్టీ నాయకులు గుల్జార్ భాష ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నరసింహ పిడి ఎస్ యు జిల్లా అధ్యక్షులు నాగేశ్వరరావు భవన నిర్మాణకార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు గాలి చంద్ర, మహిళ సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు సరోజమ్మ, ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు నాగేశ్వరరావు రమణ, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ లక్ష్మీదేవి, రమణ మిగతా నాయకులందరూ కూడా ఎమ్మెస్ రాయుడు చేసిన పోరాటాలను వారి అనుభూతులను స్మరించుకున్నారు.

వైభవంగా నూతన ధ్వజస్తంభం ప్రతిష్ట మహోత్సవం

అమ్మవారికి టిడిపి యువనేత లక్ష్మి ప్రసాద్ రెడ్డి ప్రత్యేక పూజలు

పూర్ణ కుంభంతో ఘన స్వాగతం

విశాలాంధ్ర -సంభేపల్లి: మండలంలోని దేవరాయి నల్ల గంగమ్మ అమ్మవారి నూతన ధ్వజస్థంభం ప్రతిష్ఠా మహోత్సవం బుధవారం వైభవంగా జరిగింది. టిడిపి యువ నాయకులు డాక్టర్ లక్ష్మి ప్రసాద్ రెడ్డి పాల్గొనగా ఆలయ అధికారులు వేదపండితులు పూర్ణ కుంభం మంగళ వాయిద్యాలతో స్వాగతం పలికారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవరాయి నల్ల గంగమ్మ అమ్మవారి ఆలయం అభివృద్ధికి తాము అన్ని విధాలా సహకరిస్థాం అన్నారు. ఇప్పటికే మంత్రి రాంప్రసాద్ రెడ్డి చొరవతో ఆలయం చుట్టూ సిమెంట్ రోడ్ల నిర్మాణం కోటి డెబ్బై మూడు లక్షల వ్యయంతో చేపటడ్డం జరిగిందన్నారు భవిష్యత్‌లో ఆలయం అభివృద్ధికి మరింతగా సహకరిస్తామన్నారు. ఆలయ అధికారులుకు ఆలయ చుట్టూ పరిశుభ్రత పాటించాలన్నారు. ప్రధాన రహదారి నుండి ఆలయం చుట్టూ మొక్కలు పెంచి ఆలయాన్ని మంచి ఆహ్లాదకరమైన వాతావరణంలో ఉండేలా చేయాలన్నారు. ఆలయానికి వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలను కల్పించే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలాలన్నారు ఈ కార్యక్రమంలో ఎంపిటిసి రామరాజు టిడిపి యువ నాయకులు మట్లి వేణు గోపాల నాయుడు, సురేష్ రెడ్డి, కిరణ్ రెడ్డి, టీడీపి నాయకులు దేవపట్ల శేఖర్ రెడ్డి,బీజేపి నాయకులు రేపన శివప్రసాద్ మరియు శివారెడ్డి,ధన,ప్రతాప్,తదితరులు పాల్గొన్నారు.

ఏఐఎస్ఎఫ్ బద్వేల్ ఏరియా మహాసభ

విశాలాంధ్ర-బద్వేలు : ఏఐఎస్ఎఫ్ బద్వే ల్ ఏరియా మహాసభను స్థానిక ,సిపిఐ ఆఫీస్ జేవీ భవనం నందు జె .శివ శంకర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ మాజీ జిల్లా నాయకులు బి.అనిల్ ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు కె.శివ శంకర్ వారు మాట్లాడుతూ అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ పోరాటాల చరిత్ర కలిగినటువంటి విద్యార్థి సంఘమని చదువు పోరాడు చదువుకే పోరాడు అనే నినాదంతో ఉద్యమాల బాట పట్టి విద్యార్థుల సమస్యలపై అలుపెరుగని పోరాటం చేసిన ఘనత ఏఐఎస్ఎఫ్‌దే అన్నారు.విద్యా వ్యవస్థను కార్పొరేట్కు పరిమితం చేస్తున్నారన్నారు.అలాగే 16,17,18,నా ఏఐఎస్ఎఫ్ జిల్లా మహాసభలు జరుగు తున్నాయని నియోజవర్గంలో ఉన్నటువంటి విద్యార్థిని విద్యార్థులు మహాసభలకు వచ్చి జయప్రదం చేయాలన్నారు. అనంతరం ఏఐఎస్ఎఫ్ బద్వేలు ఏరియా కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా చందు ఏరియా కార్యదర్శిగా శివశంకర్‌లను ఏరియా కమిటీ గా ఎన్నుకున్నారు. ఈ మహాసభ కార్యక్రమంలో ప్రదీప్,అనిల్, జిలాని,వినయ్, కృష్ణ, నరసింహ రమణ ,రాజేష్, విశాల్‌లతోపాటు మరో 50 మంది పాల్గొన్నారు.

అప్పుల రాష్ట్రంలో విప్‌ల నియామకం యేల..? తులసిరెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లి:అప్పుల ఆంధ్ర ప్రదేశ్‌లో విప్పుల నియామకం యేలని ఏఐసీసీ ముఖ్య అధికార ప్రతినిధి ప్రశ్నించారు. ఆంధ్ర ప్రదేశ్ అసెంబ్లీకి 15 మంది విప్పులను ప్రకటించడం హాస్యాస్పదమని విప్పులకు విలువ లేకుండా పోయిందన్నారు. ఆయన మాట్లాడుతూ అటు దేశంలోనూ ఇటు రాష్ట్రంలోనూ అప్పులు కూరుకుపోయాయన్నారు. అప్పుల విషయంలో రాష్ట్రంలో చంద్ర బాబు ప్రభుత్వ వైఖరి,కేంద్రంలో మోడీ ప్రభుత్వ వైఖరి కోడలికి బుద్ధి చెప్పి అత్త తెడ్డు నాకింది అన్న చందంగా ఉందన్నారు. అప్పుల కుప్ప చేసిందని టిడిపి,బిజెపి, జనసేన పార్టీలు నిత్యమూ విమర్శించేవి.అది నిజం కూడా. ప్రస్తుతం చంద్ర బాబు,మోడీ ప్రభుత్వాలు అంతకు మించి అప్పులు చేస్తున్నాయన్నారు. ఈ ఆర్థిక సంవత్సరం తొలి 7 నెలల్లో చంద్రబాబు ప్రభుత్వం రూ. 59 లక్షల కోట్ల అప్పు చేసింది. 2024- 25 ఆర్థిక సంవత్సరంలో రు 91,443 కోట్ల అప్పు చేస్తామని బడ్జెట్ లోనే చూపించారని తెలిపారు. 2014 నుంచి 2024 వరకు 10 సంవత్సరాలలో మోడీ ప్రభుత్వం అదనంగా రు 122 లక్షల కోట్ల అప్పు చేసిందన్నారు. మోడీ పాలనలో దేశం అప్పుల భారత్, చంద్రబాబు పాలనలో రాష్ట్రం అప్పుల ఆంధ్ర ప్రదేశ్ అయ్యాయని విమర్శించారు. ఇప్పటికైనా ఆర్థిక క్రమశిక్షణ పాటించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు కాంగ్రెస్ పార్టీ సూచిస్తోందన్నారు.

గ్రంధాలయ వారోత్సవాల బ్రోచర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర -పులివెందుల: లింగాల గ్రంధాలయంలో గురువారం నుండి నుండి ఈ నెల 20వతేదీ వరకు పౌరగ్రంథాలయశాఖ ఆధ్వర్యంలో నిర్వహించబోతున్న 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల బ్రోచర్ ను బుధవారం ఎగువ లింగాల జిల్లాపరిషత్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు సాతుపాటి ప్రసాద్ ఆవిష్కరించారు. ఈ వారోత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో లింగాల మండల గ్రంథాలయాధికారిణి జయమ్మ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పులివెందులలో కలెక్టరు చెరుకూరు శ్రీధర్ విస్తృత పర్యటన

స్వాగతించిన టిడిపి నేతలు

విశాలాంధ్ర -పులివెందుల: పులివెందుల పట్టణంలో కలెక్టరు డాక్టర్ చెరుకూరు శ్రీధర్ బుధవారం విస్తృతంగా పర్యటించారు. జిల్లా కలెక్టరుగా బాధ్యతలు స్వీకరించి తొలిసారిగా పులివెందులకు విచ్చేసిన కలెక్టరుకు టిడిపి పట్టణ మాజీ అధ్యక్షులు మద్దూరు వెంకటరామిరెడ్డితో పాటు పలువురు నాయకులు స్వాగతించారు. ఈ సందర్భంగా బ్రాహ్మణపల్లిలోని అరటి సీతల గిడ్డంగి, అరటి ప్రాసెసింగ్ యూనిట్ సందర్శించారు. పులివెందుల పట్టణానికి సంబంధించిన సమస్యలను కలెక్టరుకు వినతిపత్రం అందజేశారు. ఇందుకు కలెక్టర్ సానుకూలంగా స్పందించి తగిన చర్యలు తీసుకుంటానాని హామీనిచ్చారు. అరటి శీతల గిడ్డంగినీ వినియోగంలోకి తీసుకురావడం, అలాగే పులివెందుల మున్సిపాలిటీలోని పెద్దరంగాపురం,బ్రాహ్మణపల్లి, ఉలిమెల్ల,చిన్న రంగాపురం, వెలమవారిపల్లె, వెంకటాపురం ప్రాంతాలల్లో యు జి డి అండర్ డ్రైనేజీ పనులు చాలా పెండింగ్లో ఉన్నవి అస్తవ్యస్తంలో ఉన్న వ్యవస్థ సరి చేసి ప్రజలకు సౌకర్యం కల్పించవలసిందిగా వారు కలెక్టరును కోరారు. పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ రామ హాల్ రోడ్డు మరియు పాల్ రెడ్డి ఫంక్షన్ హాల్ నుండి ముదిగుబ్బ సర్కిల్ వరకు రోడ్డు ఇరువైపులా ఎంక్రోస్మెంట్ అయిపోయినది వారికి పరిహారం ఇవ్వడం అయినది కానీ రోడ్డు ఉపయోగంలోకి రాలేదని చిన్న చిన్న యాక్సిడెంట్ అయ్యే దానికి అవకాశం ఉందని రోజు ఈ రోడ్డుమీద ట్రాఫిక్ ఉంటుంది కావున దీనికి సరైన నిధులు కేటాయించి ప్రజలకు సౌకర్యం కల్పించవలసిందిగా కోరారు. మండల పరిధిలోని పోలివేరమ్మ గంగమ్మ దేవాలయం నుండి ఇ.కొత్తపల్లి సబ్ స్టేషన్ వరకు కొత్త రోడ్డు మంజూరు చేయాలని కోరారు. కార్యక్రమంలో మద్దూరు వెంకటరామిరెడ్డితో పాటు గంగాధర్ రెడ్డి, జగన్ రెడ్డి, అమర్నాథ్, యశ్వంత్ రెడ్డి అభిలాష్, పురుషోత్తంరెడ్డి, తదితరులు పాల్గొన్నారు

విశాలాంధ్ర
అక్షరాక్షరం అభ్యుదయం
విలేకరులు కావలెను
విశాలాంధ్ర తెలుగు జాతీయ దినపత్రికలో కడప, అన్నమయ్య జిల్లాల్లో దిగువ తెలిపిన మండలాల్లో పనిచేయుటకు స్థానికంగా ఉన్న అభ్యర్థులు కావలెను. ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులై, తెలుగుభాషపై పరిజ్ఞానం ఉండాలి.
పనిచేయవలసిన మండలాలు :
కడపజిల్లా కడప సిటీ, సి.కె. దిన్నె, వి.ఎన్.పల్లి, చక్రాయపేట, పెద్దముడియం, రాజుపాలెం, చాపాడు, పెండ్లిమర్రి, కలసపాడు , ఖాజీపేట, గోపవరం
అన్నమయ్యజిల్లా రాయచోటి రూరల్, నందలూరు, పెనగలూరు, పుల్లంపేట, ఓబులవారిపల్లె, చిట్వేల్, రైల్వేకోడూరు రూరల్, చిన్నమండ్యం, బి.కొత్తకోట, కలకడ, కె.వి.పల్లి, కలికిరి, పిటియం, వాల్మీకిపురం, తంబళ్లపల్లి, కురబలకోట, మొలకలచెరువు, మదనపల్లి రూరల్, నిమ్మనపల్లి.
గమనిక: ఆయా మండలాల్లో స్థానికులై ఉండాలి
సంప్రదించవలసిన నెంబరు: 9985589444